# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, మార్చి 20, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## రేగళ్ల గుంపునకు తాగునీటి ట్యాంకర్



**అశ్వారావుపేట:** రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్యపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం బచ్చువారిగూడెం జీపీ పరిధి రేగళ్ల గుంపులో తాగునీటి సమస్య 'ఊరంతటికీ చెలిమ నీరే ఆధారం' శీర్షికన ఫొటో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతీక్‌జైన్ నివేదిక సమర్పించాలని దమ్మపేట ఏటీడబ్ల్యూఓ చంద్రమోహన్‌ను ఆదేశించారు. ఈమేరకు ఆయన అశ్వారావుపేట ఎంపీడీఓ శ్రీనివాస్‌తో మాట్లాడి బచ్చువారిగూడెం గ్రామపంచాయతీ నుంచి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించగా, మంగళవారం రేగళ్ల గుంపునకు ట్యాంకర్ పంపించారు.

# సవాళ్లను అధిగమిస్తూ.. సత్తా చాటేలా!



**లోక్‌సభ ఎన్నికలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టి**

**పార్టీ నేతలు, కేడర్‌లో ఆత్మవిశ్వాసం నింపుతూ**

**సన్నద్ధులను చేసేలా ప్రణాళికలు**

**అభ్యర్థుల ఎంపిక, సమన్వయం, ప్రచార షెడ్యూల్‌పై కసరత్తు**

**ఇప్పటికే 11 స్థానాలకు అభ్యర్థుల ఖరారు**

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను చేర్చుకోవడం ద్వారా కొత్త ఎత్తుగడ!**

**కాంగ్రెస్, బీజేపీల అడుగులపై నజర్**

**నేతలు పార్టీని వీడిన ప్రాంతాల్లో దిద్దుబాటు చర్యలు**

**ఏప్రిల్ మొదటి వారం నుంచి ఎన్నికల ప్రచారానికి సమాయత్తం**

**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంటా బయటా ఎదురవుతున్న వరుస సవాళ్లను అధిగమిస్తూ, లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటే దిశగా పార్టీని నడిపించేందుకు బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. నేతల నిష్క్రమణ, ఎమ్మెల్సీ కవిత అరెస్టు వంటి పరిణామాలు పార్టీలో కలకలం రేపుతున్నప్పటికీ.. కీలకమైన అభ్యర్థుల ఎంపిక, సమన్వయం, ప్రచార షెడ్యూల్ వంటి అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించారు. పార్టీ నేతలు, కేడర్‌లో ఆత్మవిశ్వాసం నింపుతూ ఎన్నికలకు సన్నద్ధులను చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బీఎస్పీతో పొత్తు వ్యూహం విఫలమైనా, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవహరించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను పార్టీలో చేర్చుకోవడం ద్వారా కొత్త ఎత్తుగడలకు శ్రీకారం చుట్టారు. మరో అరడజను లోకసభ స్థానాలకు పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపైనా ముమ్మర కసరత్తు చేస్తున్నారు. వచ్చే నెల మొదటి వారం నుంచి భారీ బహిరంగ సభల నిర్వహణ ద్వారా ఎన్నికల ప్రచార పర్వంలోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.

### త్వరలోనే మిగతా అభ్యర్థుల ప్రకటన

రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు గాను ఇప్పటికే 11 స్థానాలకు అభ్యర్థులను కేసీఆర్ ఖరారు చేశారు. 9 మంది బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీల్లో ఐదుగురు పార్టీని వీడిన నేపథ్యంలో..మిగిలిన ముగ్గురు సిట్టింగ్ ఎంపీలతో పాటు కొత్తగా 8 మంది పోటీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇక పార్టీలో తాజాగా చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూలు నుంచి పోటీ చేయడం దాదాపు ఖాయమైంది. దీంతో పాటు కీలకంగా భావిస్తున్న సికింద్రాబాద్, భువనగిరి, నల్లగొండ, మెదక్ నుంచి పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపైనా కసరత్తు జరుగుతోంది. మెదక్ నుంచి వంటేరు ప్రతాప్‌రెడ్డి, నల్లగొండ నుంచి

- మిగతా 2వ పేజీలో

## సూత్రప్రాయ నిర్ణయం



# ఎకరాకు రూ.10 వేలు

**పంటనష్టపరిహారంపై రాష్ట్ర ప్రభుత్వ సూత్రప్రాయ నిర్ణయం**

**50 వేల ఎకరాల్లో నష్టం...**

**ఇంకా నష్టం అంచనా వేస్తున్న అధికారులు**

**ఎన్నికల కమిషన్ అనుమతితో**

**పరిహారం ప్రకటించే అవకాశం**

**హైదరాబాద్:** అకాల వర్షాలు, వడగళ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఎకరాకు రూ.10 వేలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పంటనష్టం అంచనా వేయాలని వ్యవసాయశాఖను ఆదేశించింది. వచ్చే రెండుమూడు రోజులు కూడా వర్షాలు పడే అవకాశమున్న నేపథ్యంలో అప్పటివరకు జరిగే మొత్తం నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం ఇస్తామని వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ - 2వ పేజీలో

## ఆ రెండూ ఎవరికో?

**బీజేపీ వరంగల్, ఖమ్మం స్థానాలపై రాని స్పష్టత**

**మిగతా 15 స్థానాలకు అభ్యర్థులు ఖరారు**

**వరంగల్ అరూరి రమేశ్‌కు ఖాయమంటున్న పార్టీ వర్గాలు**

**ఖమ్మం టికెట్ కోసం ఓ బీఆర్ఎస్ ఎంపీ సహా పలువురి ప్రయత్నాలు**

**పరిశీలనలో జలగం వెంకటరావు పేరు**

**నల్లగొండ అభ్యర్థి ఖరారైనా ప్రయత్నాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ!**



**హైదరాబాద్:** బీజేపీ రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లకు గాను 15 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయగా..పెండింగ్‌లో ఉన్న వరంగల్, ఖమ్మం అభ్యర్థుల విషయంలో ఇంకా పూర్తిస్థాయిలో స్పష్టత రాలేదు. వరంగల్ ఎంపీ సీటు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు ఖరారైనట్టు సమాచారం. మరోవైపు ఖమ్మం సీటు కోసం పలువురు ప్రయత్నాలు చేస్తుండగా, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు పేరును నాయకత్వం పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. మంగళవారం బీజేపీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) చంద్రశేఖర్ తివారీతో ఆయన సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు బీఆర్ఎస్‌కు చెందిన ఓ ఎంపీ ఖమ్మం టికెట్ కోసం ఢిల్లీస్థాయిలో పెద్దెత్తున ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. గతంలో తాను టీడీపీలో ఉన్నందున, ఇప్పుడు ఏపీలో టీడీపీ-బీజేపీల మధ్య పొత్తు దృష్ట్యా, ఖమ్మంలో తనకు టీడీపీ శ్రేణులు సహకరిస్తాయని, తప్పకుండా గెలుస్తానంటూ బీజేపీ నాయకత్వాన్ని ఒప్పించే ప్రయత్నాల్లో ఆయన నిమగ్నమైనట్టు చెబుతున్నారు. దీంతో ఖమ్మం విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తోంది.

### శానంపూడికి ఖాయమేనా?

నల్లగొండ సీటును బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఇప్పటికే ప్రకటించారు. కానీ తనకు టికెట్ ఇస్తే అక్కడి నుంచి పోటీ చేసి గెలుస్తానంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఒకరు గట్టిగా ప్రయత్నాలు సాగిస్తున్నట్టు తెలిసింది. దీనిపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థిని మార్చడం కుదరదని కొందరు అంటుంటే, గెలుపు ఖాయమనుకుంటే అభ్యర్థిని మార్చేందుకు నాయకత్వం వెనుకాడదని కొందరు అంటున్నారు. 22వ తేదీన జరిగే పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో పెండింగ్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించవచ్చునని పార్టీ నేతలు చెబుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఈ నెల 23న పార్టీ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించనున్నారు. శనివారం నాటి కల్లా 17 స్థానాలకు అభ్యర్థులు ఖరారు అయ్యే అవకాశాలు ఉండడంతో వారితో ఈ భేటీ జరపనున్నట్టు సమాచారం. ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలు సమావేశంలో చర్చిస్తారని తెలుస్తోంది.



## 23న దేశవ్యాప్తంగా 'ఎర్త్ అవర్'

**శనివారం రాత్రి 8.30 నుంచి 9.30 వరకు**

**రాష్ట్రంలో విద్యుత్ దీపాలు ఆర్పేయాలి**

**అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్**

**హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎర్త్ అవర్‌లో భాగంగా...ఈ నెల 23న రాత్రి 8.30 నుంచి 9.30 వరకు గంట పాటు విద్యుత్ దీపాలు ఆర్పేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ కోరారు. సచివాలయంలో మంగళవారం ఆమె 'ఎర్త్ అవర్'పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎర్త్ అవర్ అనేది భూగోళం ఎదుర్కొంటున్న మూడు రకాల సంక్షోభాలను గుర్తించడానికని తెలిపారు. వాతావరణ మార్పులు, జీవ-వైవిధ్య నష్టం, పర్యావరణ రక్షణకు... దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలతో పాటు ఎర్త్ అవర్ పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి 8.30-9.30 సమయంలో హైదరా బాద్‌లోని సెక్రటేరి యట్, దుర్గం చెరువు, బీఆర్ అంబేడ్కర్, బుద్ధ విగ్రహా లు, గోల్కొండ కోట, చార్మినార్, రాష్ట్ర గ్రంథాలయం, రాష్ట్రంలోని ఇతర స్మారక చిహ్నాలన్నింటిలో లైట్లు ఆర్పాలని చెప్పారు.

## సుప్రీంకోర్టులో పిటిషన్



# ఇది చట్టవిరుద్ధం.. రద్దు చేయండి

**మద్యం కేసుతో ఎలాంటి సంబంధం లేకున్నా ఇరికించేలా దర్యాప్తు**

**ఢిల్లీ, హైదరాబాద్:** ఢిల్లీ మద్యం కేసులో తనను అరెస్ట్ చేయడం నిబంధనలు, చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా ప్రాథమిక హక్కుల హననం కిందికి వస్తుందని ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో సోమవారం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఏకపక్షంగా, నియంతృత్వంగా వ్యవహరించిందన్నారు. తాను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఈడీ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని పేర్కొన్నారు. పిటిషన్‌లో ఇంకా ఏం పేర్కొన్నారంటే.. "ఢిల్లీ మద్యం విధానంతో ఎలాంటి సంబంధం లేకపోయినా - 2వ పేజీలో

# కలుషిత నీటితో కాయగూరలా?

**అలాంటివి అమ్మకుండా చర్యలు చేపట్టండి... జీహెచ్ఎంసీ, ఇతర అధికారులకు హైకోర్టు ఆదేశం**

**చెరువుల రక్షణకు కమిటీ ఇచ్చిన నివేదికపై విచారణ**

**హైదరాబాద్:** ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే కలుషిత నీటితో కాయగూరలు పండించడం, వాటి ని విక్రయించడంపై హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. పండించే వాళ్లు ఎవరైనా.. ఇది ఎంతమాత్రం సమర్థనీయం కాదని ఆక్షేపించింది. అలాంటి కాయగూరలు విక్రయించకుండా జీహెచ్ఎంసీ, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అలాగే ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని 13 చెరువుల రక్షణకు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ (డీఎస్‌జీ) గాడి ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ జీపీ శ్రీకాంత్‌రెడ్డి కమిటీ/అడ్వొకేట్ కమిషనర్లు అందించిన నివేదికపై చర్యలు తీసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి ధర్మాసనం సూచించింది. ఆరు వారాలు సమయం ఇస్తున్నామని.. తదుపరి విచారణలోగా ఏం చర్యలు చేపట్టారన్న దానిపై కార్యాచరణ నివేదికను సమర్పించాలని చెప్పింది. విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయని, శిఖంను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని.. అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ గమన సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ సి.దయాకర్ 2007లో హైకోర్టుకు లేఖ రాశారు. దుర్గం చెరువు, సున్నం చెరువు, పెద్ద చెరువు, ఫీర్జాదిగూడ,




- మిగతా 2వ పేజీలో

## ప్రమాణ స్వీకారం



# గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు తెలంగాణ బాధ్యతలు

**ఢిల్లీ, హైదరాబాద్:** తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి ఇన్‌ఛార్జి లెఫ్టినెంట్ గవర్నర్ పదవులకు తమిళిసై సౌందరరాజన్ చేసిన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. ఆ రెండు బాధ్యతలను ఝార?ండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు అదనంగా అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ ఈయనే బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. సీపీ రాధాకృష్ణన్ మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌కు చేరుకుంటారని గవర్నర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. బుధవారం ఉదయం 11:15 గంటలకు రాజ్‌భవన్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ బాధ్యతలు

- మిగతా 2వ పేజీలో

# ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోళ్లు!

**7 వేలకుపైగా కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక**

**కొనుగోళ్ల లక్ష్యం 60-70 లక్షల టన్నులు**

**బియ్యం ధరల పెరుగుదలతో సేకరణపై ప్రభావం!**

**హైదరాబాద్:** రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం అయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో యాసంగి (రబీ) వరికోతలు మొదలయ్యాయి. నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో కోతలు ఇప్పటికే ప్రారంభమవగా, కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు మొదలవుతాయా? అని రైతులు ఎదురుచూస్తున్నారు. కొంతకాలంగా బియ్యం ధరలు పెరుగుతుండటంతో కొందరు రైతులు ధాన్యాన్ని

- మిగతా 2వ పేజీలో

# ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోళ్లు!

(మొదటి పేజీ తరువాయి)



దళారులకు అమ్మేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం పరిమాణం తగ్గే అవకాశం ఉందని పౌరసరఫరాల సంస్థ అభిప్రాయపడుతోంది. గత సంవత్సరం రబీలో 66.85 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించగా. ఈ సీజన్‌లో 60–70 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పౌరసరఫరాల సంస్థ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఏడువేలకు పైగా కేంద్రాలను ఏర్పాటుచేయాలని అధికార యంత్రాంగం ప్రతిపాదించింది. జిల్లాల వారీగా కొనుగోలు కేంద్రాలు అత్యధికంగా నిజామాబాద్ ఆ తర్వాత సిద్దిపేట, జగిత్యాల జిల్లాల్లో ఏర్పాటుకానున్నాయి.

**21న రాష్ట్ర స్థాయి సమావేశం**

యాసంగి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించనున్న నేపథ్యంలో పౌరసరఫరాలశాఖ అధికారులతో 21న రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించనుంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ నిర్వహించే ఈ సమావేశంలో జిల్లాలవారీగా అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ కమిషనర్లు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లు సహా భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) అధికారులు హాజరుకానున్నారు. ధాన్యం సేకరణ, మిల్లింగ్ అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశం తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్ చౌహాన్ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ధాన్యం దిగుబడి ఖరీఫ్‌లో క్రమం తప్పకుండా పెరుగుతోంది. రబీలో హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. గత రబీలో 1.20 కోట్ల టన్నుల దిగుబడి రాగా, ఈసారి 1.02 కోట్ల టన్నులకు పరిమితం అయ్యే అవకాశం ఉన్నట్లు అధికారుల అంచనా. వరి మద్దతు ధర గ్రేడ్ 'ఏ' రకానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183గా ఉంది.

# కలుషిత నీటితో కాయగూరలా?

(మొదటి పేజీ తరువాయి)

దామర చెరువు, దుండిగల్, చినరాయుని చెరువు, గంగారం పెద్ద చెరువు, మేడికుంట చెరువు, హస్మత్‌పేట, బావురుడ చెరువు ఆక్రమణలకు గురై పూర్తిగా కుంచించుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లేఖను న్యాయస్థానం రిట్ పిటిషన్‌గా విచారణ స్వీకరించింది. గత విచారణ సందర్భంగా కమిటీని ఏర్పాటు చేసి.. 13 చెరువుల పరిస్థితిపై నివేదికను అందజేయాలని డీఎస్‌జీ, జీపీ కమిటీని ఆదేశించింది. ఈ పిటిషన్లపై ధర్మాసనం మరోసారి మంగళవారం విచారణ చేపట్టింది. కమిటీ నివేదికను పరిశీలించిన ధర్మాసనం.. ఆక్రమణలు సహా ఇతర వివాదాల పరిష్కారానికి ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలని, ఎఫ్‌టీఎల్/బఫర్ నిర్ధారణ శాస్త్రీయంగా నిర్ణ యించాలని, శిథిలాలు, వ్యర్థాలు వేస్తే జరి మానా విధించే వ్యవస్థ ఉండాలని చెప్పింది.

# గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు తెలంగాణ బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరిస్తారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు హాజరవుతారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్ తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార?ండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. తనకు తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి ఇన్‌ఛార్జి లెఫ్టినెంట్ గవర్నర్ బాధ్యతలు అప్పగించినందుకు సీపీ రాధాకృష్ణన్ సంతోషం వ్యక్తంచేశారు. వినయపూర్వకంగా ఆ బాధ్యతలు స్వీకరించనున్నట్లు చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తోపాటు ప్రస్తుతం ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టబోతున్న సీపీ రాధాకృష్ణన్.. ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం.

# పెళ్లి చూపులకు వెళ్లి.. కటకటాలపాలై..




హైదరాబాద్: ఎస్ఐ ఉద్యోగం రాకపోవడంతో నకిలీ ఎస్ఐగా అవతారం ఎత్తిన యువతిని నార్కెట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐనని చెప్పుకుని శంకర్‌పల్లిలో విధులకు సైతం మాళవిక హాజరైంది. ఎస్ఐ డ్రెస్‌లో పెళ్లి సంబంధానికి కూడా వెళ్లింది. అప్పుడే అసలు గుట్టు రట్టయ్యింది.

**జరిగింది ఇదీ..:** పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పోలీసు కావాలనేది ఆమె కోరిక. అందుకోసం 2018లో జరిగిన ఆర్పీఎఫ్ ఎస్ఐ ఎగ్జామ్ రాసింది. కంటి చూపు సరిగా లేకపోవడం ఉద్యోగానికి ఎంపిక కాలేదు. దీంతో ఆర్పీఎఫ్ ఎస్ఐ అవతారమెత్తిన మాళవిక విధులకు వెళ్తున్నట్లు ఏడాది పాటు కుటుంబ సభ్యులను నమ్మించింది. పెళ్లి చూపులకు కూడా అదే యూనిఫాంలో వెళ్లి చివరికి జైలుపాలైంది. అబ్బాయి తరఫు బంధువులు ఆర్పీఎఫ్‌లో అధికారులను ఆరా తీయగా ఆమె అసలు గుట్టు బట్టబయలైంది. ఎల్‌బీ నగర్‌లోని ఆర్పీఎఫ్ పోలీసులు ధరించే యూనిఫాం కొనుగోలు చేసింది. రైల్వే ఎస్సైగా నల్గొండ లో విధులు నిర్వహిస్తున్నట్లు దాదాపు ఏడాది పాటు ప్రజలను నమ్మించి మోసాలకు తెరతీసింది. దేవాలయాలకు వెళ్లి, ప్రముఖులను కలిసి ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్టు చేసేది. వెంటనే అప్రమత్తమైన నల్గొండ ఆర్పీఎఫ్ సిబ్బంది మాళవికను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, అసలు విషయం బయటపడింది. ఆమెపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సవాళ్లను అధిగమిస్తూ.. సత్తా చాటేలా

(మొదటి పేజీ తరువాయి)

కంచర్ల కృష్ణారెడ్డి పేర్లు దాదాపు ఖరారైనట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి కూడా బలమైన అభ్యర్థిని బరిలోకి దించాలని కేసీఆర్ భావిస్తున్నారు. అయితే సికింద్రాబాద్, భువనగిరి అభ్యర్థులు ఎవరనే అంశంపై పార్టీ లోపలా బయటా సస్పెన్స్ కొనసాగుతోంది.

**సీనియర్లకు సమన్వయ బాధ్యతలు**

తొలుత అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఎన్నికల సన్నద్ధత సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 23న చేవెళ్లలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను రద్దు చేసి, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా భేటీలు జరపాలని ఆదేశించారు. చేవెళ్ల లోక్‌సభ స్థానానికి సంబంధించి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సంపూర్ణ సమన్వయ బాధ్యతలు అప్పగించారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ బాధ్యతలు రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్యకు అప్పగించారు. వర్ధన్న పేట నియోజకవర్గ కేడర్‌ను సమన్వయం చేయాల్సిందిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదేశించారు.

**ఆశావహులకు బుజ్జగింపులు**

లోక్‌సభ టికెట్లు ఆశించి భంగపడిన నేతలను బుజ్జగించే బాధ్యతను స్థానిక నేతలకు కేసీఆర్ అప్పగించారు. ఈ



నేపథ్యంలో వరంగల్ టికెట్ ఆశించిన డాక్టర్ నిరంజన్, జోరిక రమేశ్, యాదగిరి, బోడ అనయ్ తదితరులను మంగళవారం వినయభాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు బుజ్జగించారు. త్వరలో కేసీఆర్ లేదా కేటీఆర్ వద్దకు తీసు కెళ్తామని హామీ ఇచ్చారు. ఇదే తరహాలో మహబూబా బాద్, ఆదిలాబాద్, చేవెళ్ల తదితర లోక్‌సభ నియోజకవ ర్గాల్లోనూ బుజ్జగింపుల పర్వం కొనసాగుతోంది. ఎప్పటిక ప్పుడు నష్ట నివారణ చర్యలుజాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ వేస్తున్న ఎన్నికల ఎత్తుగడలు, అనుసరిస్తున్న వ్యూహా లను కేసీఆర్ నిశితంగా పరిశీలిస్తున్నారు. కొందరు పార్టీ సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలను చేర్చుకుంటూ బీఆర్ఎస్‌ను బలహీన పరిచేందుకు ఆ రెండు పార్టీలూ చేస్తున్న ప్రయత్నాలపై దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు నష్ట నివారణ చర్యలు చేపడుతున్నారు. సిట్టింగ్ ఎంపీలు పార్టీని వీడిన నియోజకవర్గాల్లో ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేయడం ద్వారా కేడర్‌లో అయోమయానికి తెరదించారు.

మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్ (వర్ధన్న పేట), సైదిరెడ్డి (హుజూర్‌నగర్), ఎమ్మెల్యేలు దానం నాగేందర్ (ఖైర తాబాద్), తెల్లం వెంకటరావు (భద్రాచలం) తదితరులు పార్టీని వీడిన నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో దిద్దుబాటు చర్య లు చేపట్టారు. సంబంధిత జిల్లా నేతలకు సమన్వయ బాధ్యత లు అప్పగించారు. స్థానిక కేడర్‌తో బుధవారం నియోజక వర్గ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# ఇది చట్టవిరుద్ధం.. రద్దు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

నన్ను ఇరికించేలా ఈడీ దర్యాప్తు చేపడుతోంది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లో గాని, ఇప్పటివరకు దాఖలైన అభియోగ పత్రాల్లో గాని నన్ను ఎక్కడా నిందితురాలిగా పేర్కొనలేదు. 2022లో సీబీఐ నన్ను ఏడు గంటలపాటు విచారించింది. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నిందితురాలిగా చేర్చలేదు. అయినా కొందరు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా నన్ను ఇరికించడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. నన్ను అరెస్టు చేస్తామంటూ ప్రకటనలిచ్చారు. దీన్నిబట్టి నేతల మార్గదర్శకత్వంలో దర్యాప్తు జరుగుతోందని తెలుస్తోంది. కొందరిపై బురదచల్లడానికి కేంద్రం ఈడీ ద్వారా రాజకీయ హింసను కొనసాగిస్తోంది. దిల్లీ మద్యం విధానాన్ని ఆధారంగా చేసుకుని కేంద్రంలోని అధికార పార్టీ కొంతమందిని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేస్తోంది.

**దర్యాప్తులో థర్డ్ డిగ్రీ పద్ధతుల వినియోగం!:** దర్యాప్తులో భాగంగా ఈడీ.. థర్డ్ డిగ్రీ పద్ధతులను కూడా వినియోగిస్తోంది. ఈ కేసులో సాక్షిగా ఉన్న ఇ.చందన్‌రెడ్డిపై చేయిచేసుకున్న ఘటనే ఇందుకు ఉదాహరణ. ఆయన వినికిడి శక్తి కోల్పోయారు. ఈడీ అనుసరిస్తున్న కఠిన పద్ధతుల కారణంగా పి.శరత్‌రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి అప్రూవర్లుగా మారారు. వెంటనే వారికి బెయిలు మంజూరైంది. దీన్నిబట్టి దర్యాప్తును ఈడీ పారదర్శకంగా కొనసాగించడం లేదని తెలుస్తోంది.

**సుప్రీంకోర్టులో ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఈడీ చర్య**

నాకు సమన్లు జారీ చేయడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించగా పలు దఫాలుగా విచారణ కొనసాగింది. గతేడాది సెప్టెంబరులో నాకు అనుకూలంగా ఉత్తర్వులు ఇవ్వడానికి సుప్రీంకోర్టు సుముఖత వ్యక్తం చేయగా.. ఎలాంటి సమన్లు జారీ చేయబోమని అదనపు సొలిసిటర్ జనరల్ హామీ ఇచ్చారు. ఇప్పుడు సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీకి విరుద్ధం గా ఈడీ సమన్లు జారీ చేసింది. దీనిపై తిరిగి సుప్రీం కోర్టును ఆశ్రయించగా మార్చి 19న వాయిదా ఉండగా.. ఈలోగా అరెస్టు చేసింది. ట్రాన్సిట్ రిమాండ్ వారెంట్ లేకుండానే అక్రమంగా దిల్లీకి తీసుకువచ్చారు. ఏ కార ణంపై అరెస్ట్ చేస్తున్నారో కూడా చెప్పలేదు. నా అరెస్ట్ ఉత్తర్వుల్లో పేర్కొన్న కారణాలు పూర్తిగా అవాస్తవం. ట్రయల్ కోర్టుకు సమర్పించిన రిమాండ్ అప్లికేషన్ కూడా తప్పుదోవ పట్టించేలా ఉంది. మనీ లాండరింగ్ చట్టం–2002లోని సెక్షన్ 19(1) ప్రకారం ఒక వ్యక్తిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో తమ వద్ద ఉన్న సాక్ష్యాధారాల ఆధారం గా చెప్పే కారణాలను లిఖితపూర్వకంగా నమోదు చేయాలి. అలా చేయలేదు. అందువల్ల ఈడీ చర్యలను చట్టవిరుద్ధం, ఏకపక్షం, రాజ్యాంగ వ్యతిరేకం, సుప్రీంకోర్టు ముందు ఆ సంస్థ ఇచ్చిన హామీని ఉల్లంఘించడం కింద భావించి కొట్టేయాలి.

**కుటుంబ సభ్యులను కలిసేందుకు అనుమతించాలని కవిత దరఖాస్తు**

తన తల్లి, కుమారుడితోపాటు ఇతర సన్నిహిత కుటుంబ సభ్యులను కలవడానికి అనుమతివ్వాలని కవిత మంగళవారం రౌజ్ అవెన్యూ పీఎంఎల్‌ఏ కోర్టుకు దరఖాస్తు చేసుకోగా అందుకు న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ అనుమతి ఇచ్చారు. బుధవారం నుంచి సాయంత్రం 6–7 గంటల సమయంలో ఆ దరఖాస్తులో పేర్కొన్నవారు ఈడీ కస్టడీలో ఉన్న కవితను కలవడానికి అనుమతి మంజూరు చేశారు. మంగళవారం సాయంత్రం కవితను సోదరుడు కేటీఆర్ కలిశారు.

# ఎకరాకు రూ.10 వేలు

హయాంలో గతేడాది ఒకసారి తీవ్రమైన వర్షాలతో పంటలకు నష్టం జరిగినప్పుడు ఎకరాకు రూ.10 వేలు పరిహారం ఇచ్చిన సంగతి తెలిసిందే. అదే తరహాలో ఇప్పుడు కూడా పరిహారం ఇచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ ఉన్నందున ఈసీ అనుమతి తీసుకొని పరిహారం ప్రకటించొచ్చని అంటున్నారు.

**50 వేల ఎకరాల్లో పంటల నష్టం:** అకాల వర్షాలు, వడగళ్లు, ఈదురుగాలులకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. వరి, మొక్కజొన్న, జొన్న, పొగా కు, వేరు శనగ, మిర్చి, కూరగాయలు, బొప్పాయి, ఉల్లి పంటలు దెబ్బతి న్నాయి. వరి పొలాలకు నీరు లేక ఎండిపోయి దెబ్బతినటం తోపాటు ఈ వర్షాల వల్ల ఉన్న కాస్త ధాన్యం రాలిపోయింది. నిజామాబాద్, నిర్మల్, సిరిసిల్ల, సంగారెడ్డి, ఆదిలాబాద్, సిద్దిపేట జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు వ్యవసాయశాఖ నిర్ధారించింది. మిగిలిన జిల్లాల్లోనూ పంటలకు ఏమైనా నష్టం జరిగిందా లేదా అన్న వివరాలు పంపించాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించింది. ఎక్కడికక్కడ పంట న ష్టం అంచనాలు వేయడంపై దృష్టి సారించినట్టు అధికారులు తెలిపారు. అయితే తీవ్రమైన ఎండల వల్ల ఇటీవల పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నా యి. వాటి విషయంలో మాత్రం తాము నష్టాలను అంచనా వేయడం లేదని అధికారులు తెలిపారు.

**ఎకరాకు రూ. 25 వేలు ఇవ్వాలి: పశ్య పద్మ**

దెబ్బతిన్న పంటలన్నింటినీ సర్వే చేసి నష్టం అంచనా వేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్ రెండో జాబితా రెడీ!

- ఏఐసీసీ వర్గాలు చెబుతున్న పేర్లు..
- లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు పూర్తి..
- కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో ఆమోదం
- ప్రకటన వెలువడక పోవడంతో ఆశావహుల్లో కొనసాగుతున్న ఉత్కంఠ
- 8 స్థానాలకు పేర్లు ఖరారయ్యాయంటున్న ఏఐసీసీ వర్గాలు
- ఐదు స్థానాలకే క్లియరెన్స్ వచ్చిందంటూ గాంధీభవన్ వర్గాల్లో చర్చ
- ఒకటి, రెండురోజుల్లో అధికారికంగా జాబితా విడుదల!
- ఇప్పటివరకు నాలుగు నియోజకవర్గాలకే అభ్యర్థుల ప్రకటన



రంజిత్‌రెడ్డి (చేవెళ్ల) | సునీతా మహేందర్‌రెడ్డి (మల్కాజ్‌గిరి) | మల్లు రవి (నాగర్‌కర్నూల్) | గడ్డం వంశీ (పెద్దపల్లి)



జీవన్‌రెడ్డి (నిజామాబాద్) | ప్రవీణ్‌రెడ్డి (కరీంనగర్) | పసునూరి దయాకర్ (వరంగల్) | డాక్టర్ సుమలత (ఆదిలాబాద్)

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి రెండో విడత జాబితా ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు పూర్తి చేసింది. నేతల జనాదరణను పరిగణనలోకి తీసుకుని పేర్లు ఫైనల్ చేసినట్లు సమాచారం. అయితే దీనిపై ఎలాంటి ప్రకటనా వెలువడక పోవడంతో.. ఎన్ని స్థానాలకు అభ్యర్థులు ఖరారయ్యారు, ఎవరెవరికి టికెట్లు లభించాయన్న దానిపై ఆశావహుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ఎనిమిది చోట్ల అభ్యర్థులు ఫైనల్ అయ్యారని ఏఐసీసీ వర్గాలు చెబు తుండగా, ఆరు స్థానాలు పరిశీలించినా, ఐదుగురు అభ్యర్థుల ఎంపిక మాత్రమే పూర్తయిందనే చర్చ వర్గాల్లో జరుగుతోంది.

**సీఈసీ ఆమోద ముద్ర:** ఢిల్లీలో మంగళవారం సాయంత్రం సీఈసీ సమావేశం జరిగింది. తెలంగాణ సహా వివిధ రాష్ట్రాలకు సంబంధించి పలువురు అభ్యర్థులకు ఆమోదముద్ర వేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత సోనియాగాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మంత్రి ఉత్తమ్ సహా కమిటీ ఇతర సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. తెలంగాణకు సంబంధించి చర్చ జరిగినప్పుడు టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఆదివారం ముంబైలో జరిగిన రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో ఖరారు చేసిన జాబితాపై చర్చించారు.

**13 మందిని ప్రకటించాలనుకున్నా..:** తొలి జాబితాలో జహీరాబాద్, మహబూబాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మిగిలిన 13 స్థానాలకు అభ్యర్థుల ఖరారుపై పార్టీ పెద్ద ఎత్తున కసరత్తు జరిపింది. ఏఐసీసీ వర్గాల సమాచారం ప్రకారం..13 మంది అభ్యర్థుల పేర్లను సీఈసీలో చర్చించి ఒకేసారి ప్రకటించాలని భావించారు. అయితే ఐదు లోక్‌సభ స్థానాలకు ఎక్కువమంది ఆశావహులు ఉండడంతో వాటిపై పీటముడి పడింది. దీంతో అవి మినహా మిగిలిన 8 స్థానాలపై చర్చించి ఆమోద ముద్ర వేశారు. చేవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ, నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఆదిలాబాద్ నుంచి డాక్టర్ సుమలత, కరీంనగర్ నుంచి ప్రవీణ్‌రెడ్డి, వరంగల్ నుంచి పసునూరి దయాకర్‌ల పేర్లు పరిగణనలోకి తీసుకుని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఖమ్మం, సికింద్రాబాద్, భువనగిరి, హైదరాబాద్, మెదక్ స్థానాలపై ఈ నెల 21న మరోసారి జరుగనున్న సీఈసీ భేటీలో చర్చించే అవకాశం ఉందని ఏఐసీసీ వర్గాలు చెపుతున్నాయి.

**ఆరు స్థానాలపైనే చర్చ: గాంధీభవన్ వర్గాలు:** గాంధీభవన్ వర్గాల సమాచారం ప్రకారం.. సీఈసీ భేటీలో ఆరు స్థానాల పైనే చర్చ జరిగింది. అయితే ఐదు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేశారు. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ, చేవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి సునీతా మహేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, ఆదిలా బాద్ నుంచి డా.సుమలతల అభ్యర్థిత్వాలకు సీఈసీ ఆమోదం తెలిపింది. భువనగిరిపై కూడా చర్చ జరిగినా.. టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మిల్లో ఒకరిని ఖరారు చేయా లా? ఇంకెవరికైనా అవకాశం కల్పించాలా? అన్న దానిపై మరోమారు చర్చించాలనే నిర్ణయానికి వచ్చారు. మొత్తం మీద బుధవారం అధికారికంగా జాబితా ప్రకటించే అవకాశం ఉందని, కానిపక్షంలో మరుసటి రోజు విడుదల చేస్తారని చెబుతున్నారు. అయితే 8 స్థానాలకు ప్రకటిస్తారా లేక ఐదుకే పరిమితమవుతారా? సస్పెన్స్ కొనసాగుతోంది.

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక



ఇబ్రహీంపట్నం: మార్చి19 (వాయిస్ టుడే): రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమీకృత జిల్లా కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సెక్టోరల్ అధికారులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధుల గురించి తెలియజేస్తూ రూపొందించిన హ్యాండ్ బుక్ ను అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నెలకొని ఉన్న పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తేవాలని సెక్టోరల్ అధికారులకు సూచించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా సెక్టోరల్ అధికారులు అందరూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారని అన్నారు. ప్రస్తుతం కూడా అదే స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని అన్నారు. ఇదివరకు పని చేసాం కదా అనే భావనతో విధులను ఎంతమాత్రం తేలికగా తీసుకోకూడదని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూచించారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఏ చిన్న అనుమానానికి సైతం అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికలతో ముడిపడిన విధులు అయినందున తప్పిదాలకు ఆస్కారం కల్పిస్తే, ఎలక్షన్ కమిషన్ చేపట్టే చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని వెంటదివెంట ఎన్ కోర్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో తాజా స్థితిగతులలో పాటు, గత ఎన్నికల్లో చోటు చేసుకున్న సంఘటనలు, వివిధ అంశాల ప్రాతిపదికన సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నిర్ణీత గడువులోపు పూర్తి వివరాలతో ప్రాథమిక నివేదికను సహాయ రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మీదట మూడు రోజుల్లోపు తుది నివేదికను అందించాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకోకుండా నిలువరించే వారిని, అలాగే ఓటర్లను ప్రభావితం చేసే వారిపై నిఘా పెట్టి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు. అలాంటి పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక జాబితాలో చేరిస్తే, పోలీసుల సహాయంతో జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా ఉప ఎన్నికల అధికారిని ప్రతిమ సింగ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సంగీత, ఎమ్.సి.సి నోడల్ అధికారి సౌమ్య, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి సురేష్ మోహన్, ఏ.ఆర్.ఈ.ఓలు, సెక్టోరల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీలు అన్ని రంగాలలో కాంగ్రెస్ అండగా నిలవాలి

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి బీమార్చి 19(వాయిస్ టుడే ) తెలంగాణ రాష్ట్ర మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృదే ద్యేయంగా ముందుకుసాగుతుందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని కుల మతాలకు సామాన్యాయం చేస్తున్నారని, కేవలం కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ తీసుకువస్తామని తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, కనక మామిడి నరందేర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక నాగమణి యాదగిరి, పాండు, వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### కాంగ్రెస్‌లో చేరిన కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ మహిళ నాయకురాలు

శేరిలింగంపల్లి :మార్చి 19(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ శ్రీ.నల్ల సంజీవ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్, నాయకులు మనెపల్లి సాంబశివరావు, పల్లపు సురేందర్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, ప్రభాకర్, గోపాల్, నర్సింహ రాజు, కిరణ్, జగదీశ్, గోపాల్ నాయక మహిళలు అస్మా, రిజ్వాన, షేనాసా, సమీరా, సలమ,ఆశ బేగం, ఆసరా, తస్లీమ్, మీనా, సారా తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో పోలీసులు విస్తృత తనిఖీలు



బాలానగర్: మార్చి 19(వాయిస్ టుడే): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత వివిధ ప్రాంతాలలో ముమ్మరం తనిఖీలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ తనిఖీలు ఎవరిని ఇబ్బంది పెట్టడానికి కాదని, రూ. 50 వేలకు పైగా నగదు ఉంటే డబ్బు కానీ, ఆ నగలను కాని జప్తు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తర్వాత సరైన పత్రాలు చూపించి డబ్బును తీసుకు వెళ్లాల్సి ఉంటుందని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా తనిఖీలు ప్రతిరోజు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ తనిఖీల్లో బాలానగర్ పోలీసులు పాల్గొన్నారు.

## మెట్టు సాయి కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ చున్నుపాషా



కూకట్‌పల్లి : మార్చి 19(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘము చైర్మన్‌గా నియమితులైన మెట్టు సాయి కుమార్‌ని మర్యాద పూర్వకంగా మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ చున్నుపాషా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది,ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల టింకు, చక్రధరీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దశరథ ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించినందుకు సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అదే విధంగా మున్నూరు కాపు కార్పొరేషన్ పార్టీలకతీతంగా ఎవరైతే పనిచేస్తారో కాపు కులాభివృద్ధికి వారికి ఇవ్వాలని మాట్లాడడం జరిగింది అదేవిధంగా బీసీలకు ప్రభుత్వ నియమించే నామినేటి పదవులు 50% ఇవ్వాలని కోరడం జరిగింది ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపులకు బాలబాలికల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ప్రతి మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో కమ్యూనిటీ భవనాలకు తలం కమ్యూనిటీ భవనాలకు స్థలం కేటాయించాలని నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.**

# దండుమైలారం కన్న కూతురుని కడతేర్చిన తల్లి?

**మోటే భార్గవి అనుమానాస్పద స్థితిలో మృతి**

**ప్రేమ వ్యవహారమే ప్రధాన కారణం?**

**హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన తల్లి?**

**సోదరుడు పిర్యాదుతో కేసు నమోదు**

**డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న యువతి**



ఇబ్రహీంపట్నం: మార్చి19 (వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారంలో యువతిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన కన్న తల్లి. వివరాల్లోకి వెళితే మోతే జంగమ్మ, ఐలయ్యకు ముగ్గురు పిల్లలు, వారిలో పెద్ద కూతురు మోటే భార్గవి(19) నగరంలోని అనిబిసెంట్ మహిళ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నది. తన సొంత మేనభావతో వివాహం చేసేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించారు. యువతి మాత్రం అదే గ్రామానికి చెందిన మరో యువకుని ప్రేమించి పెళ్లి చేసుకునేందుకు నిర్ణయించుకోవడంతో, ఈ ప్రేమ వ్యవహారం తల్లికి నచ్చలేదు. సోమవారం సాయంత్రం భార్గవి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో సదరు యువకుడు సైతం అదే ఇంటికి వచ్చి ఉన్నాడు. అది గమనించిన తల్లి మందలించి యువకుడిని ఇంట్లో నుంచి పంపించేసి, ఇంట్లోనే ఉన్న కూతురుపై ఒక్కసారిగా చిందిలేస్తూ, మేనబావతో పెళ్లి కుదరడం జరిగిందని అతడిని పెళ్లి చేసుకోమని అంటే, మరో యువకునితో తిరగడం ఏమిటని మందలించింది. దాంతో తల్లి కూతురి మధ్య మాట మాట పెరిగి స్వల్ప ఘర్షణకు భారతదేశం. ఇదే సమయంలో ఇంట్లోనే ఉన్న తన సోదరుడు భయంతో ఇంట్లో నుంచి బయటికి అరుస్తూ వెళ్ళిపోయాడు. ఒక్కసారి ఉద్వేగానికి గురైన తల్లి కూతురుని బాధింది, దాంతో యువతి అక్కడికక్కడే మృతి చెందిందని భావించిన తల్లి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యువతి ఇంట్లోనే ఉరివేసుకొని చనిపోయినట్లుగా ప్రయత్నం చేశారు. భార్గవి సోదరుడు చరణ్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఇబ్రహీంపట్నం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని అక్కడ నుంచి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు. భార్గవి హత్యకు గల కారణాలతోపాటు, హత్య చేసిన దాంట్లో తండ్రి పాత్ర ఏమైనా ఉందాని విచారణ చేపట్టారు. మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టినట్లు ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు తెలిపారు.



## ప్రజల్లో బీజేపీపై విశ్వాసం పెరిగింది

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. కె.ఎస్. సోమశేఖర్‌రావుతో పాటు వందలమంది బీజేపీ లో చేరిక

బర్కత్‌పుర, 19 మార్చ్ 2024బీ(వాయిస్ టుడే) ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పనితీరుతో పెరిగిన జీడీపీ వృద్ధి, గణనీయమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు అంతర్జాతీయ చంద్రుని అన్వేషణలు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించాడం తోపాటు దేశ ప్రజల్లో బీజేపీపై విశ్వాసం పెరిగిందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్, బర్కత్ పుర, బీజేపీ హైదరాబాద్ జిల్లా కార్యాలయం లో మంగళవారం బీజేపీ సీనియర్ నాయకులూ డా. జి. హరిచరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. కె.ఎస్. సోమశేఖర్ రావు తోపాటు వందలమంది వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నుండి గంగాపురం కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా గంగాపురం కిషన్ రెడ్డి, డా. కె.ఎస్. సోమశేఖర్ రావు తోపాటు చేరినవారందరికి బీజేపీ ఖండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గంగాపురం కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో బీజేపీ తన అడుగుజాడలను విశాలంగా విస్తరించిందని, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్ స్థానాలు సాధించి, రాష్ట్రంలో కొత్త రాజకీయ యుగాన్ని సృష్టిస్తుందని అన్నారు. దేశాభివృద్ధి కోసం ప్రధానమంత్రి మోడీ మరియు బీజేపీ పార్టీ అవిశ్రాంతంగా పని చేస్తుందని, మోడీ పాలనలో అభివృద్ధిని కొనసాగించేందుకు బీజేపీకి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని అయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో, దేశం సుపరిపాలన, భద్రత, అన్ని వర్గాల సంక్షేమం మరియు సాంస్కృతిక వారసత్వ పునర్నిర్మాణం యొక్క చారిత్రాత్మక దశాబ్దాన్ని చూసిందని, బలమైన ప్రజా మద్దతుతో కేంద్రంలో బీజేపీకి మూడోసారి అధికారం దక్కుతుందని డాక్టర్ హరి చరణ్ విశ్వాసం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. గోవర్ధన్ రెడ్డి, నాయకులూ పుట్ట పాండురంగయ్య, చుక్క జగన్, శ్యామ్ రాజ్, ఎడెల్లి అజయ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సరళ, సునంద, మహేశ్వరి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీజేపీ నాయకుడు శ్రీ గణేష్



సికింద్రాబాద్ కంటోన్మెంట్: టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో గణేష్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మహేష్ కుమార్ గౌడ్. కార్యక్రమంలో మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావ్ తదితరులు ఉన్నారు.

## ఓ ఇంట్లో నగదు బంగారం అపహరణ



ఇబ్రహీంపట్నం: మార్చి19 (వాయిస్ టుడే) ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగులూర్ గేట్, రాఘవేంద్ర హెూమ్స్ లోని ఓ ఇంటిలో దొంగలు పడి బంగారం, రెండు లక్షల వరకు నగదు చోరీకి పాల్పడడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, గంజి యాదగిరి అనే వ్యక్తి రాఘవేంద్ర హెూమ్స్ లో నివాసం ఉంటున్నాడు. నల్లగొండ జిల్లా పీఏ పల్లిలోని స్వగ్రామంలో దగ్గరి బంధువుల దశదిన కర్మకు హాజరు కావడానికి, ఆదివారం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. మరుసటి రోజు సోమవారం సాయంత్రం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో, ఇంట్లోకి వెళ్లి చూడగా వస్తువులన్నీ చిందరమందరంగా పడి ఉన్నాయి. అల్మారాల తాళాలు పగలగొట్టి అందులో ఉన్న 16 తులాల బంగారం, రెండు లక్షల నగదు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని భావించి, దీంతో హుటాహుటిన వెళ్లి ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## నాయి బ్రాహ్మణుల సంక్షేమనికి కాంగ్రెస్ పార్టీ పెద్దపిటా వేస్తుంది

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి : మార్చి 19(వాయిస్ టుడే) నాయిబ్రాహ్మణుల ఆత్మగౌరవం పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని, నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు జగదీశ్వర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సంఘం కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవికుమార్ నాయి, ఉపాధ్యక్షులు సాయిలు నాయి, జనరల్ సెక్రెటరీ రవీందర్ నాయి, దశరథ్ నాయి, భాస్కర్ నాయి, బిక్షపతి నాయి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 20 మార్చి, 2024



## ఉప్పల్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని డివిషన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తప్పకుండ పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పేర్కొన్నారు. కాప్రా డివిజన్ లో కృప విల్లాస్ మరియు చంద్రపురి కాలనీ ఎక్స్ టేన్షన్ లలో స్థానిక ప్రజలతో కలిసి పర్యటన చేశారు. కాలనీ సమస్యల పై పర్యటించిన ఎమ్మెల్యే కి స్థానికులు శాలువాతో ఘనంగా సత్కరించి వారి సమస్యలను వివరించారు . ముఖ్యంగా కాలనీలలో సమస్యలు మంచినీరు ,సీసీ రోడ్స్ ,డ్రైనేజ్ సమస్య ,మ్యాన్ హోల్స్ ఎర్పాటు తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే కి తెలియజేసారు. ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సంబందిత అధికారులతో మాట్లాడి పనుల పుర్తి అయ్యేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బైరి నవీన్ గౌడ్, కృపావిల్లాస్ కాలనీ అధ్యక్షుడు మధుకర్ నాయుడు,చంద్రపురి కాలనీ ఎక్స్ టేన్షన్ అధ్యక్షుడు సంతోష్, దామోదర్, మాధవరెడ్డి, భద్రయ్య, నాగేశ్వరావు పాల్గోన్నారు.



ప్రజాదర్బార్‌లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ని కలిసి సమస్యలను విన్నవించుకుంటున్న ఉప్పల్ నియోజకవర్గ ప్రజల దృశ్యం. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## నూతన మేయర్‌గా శాంతి కోటేష్ గౌడ్

భారీ పోలీస్ బందోబస్తు మధ్య జరిగిన ప్రమాణస్వీకారం

కార్పొరేషన్ ప్రాంత అభివృద్ధి లక్ష్యం: శాంతి కోటేష్ గౌడ్



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా దొంతగోని శాంతి కోటేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం భారీ పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ జిల్లా బి ఆర్ ఎస్ చైర్ పర్సన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిలు పాల్గొన్నారు ప్రమాణ స్వీకారం అనంతరం మేయర్ శాంతి మాట్లాడుతూ గత మూడు నెలలుగా కొనసాగిన అవిశ్వాస తీర్మానంలో 20 మంది కార్పొరేటర్లు తనను ఎలాంటి రాగద్వేష కులమత తారతమ్య విభేదాలకు తాగకుండా బాధ్యతాయుతంగా మేయర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తానని నమ్మకంతో తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు గత నాలుగు సంవత్సరాల్లో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదని నిరాశ నిస్పృహకు గురైన వారందరికీ కూడా తగు న్యాయం చేసి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత నేటి నుంచి నాపై ఉందని అన్నారు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తోటి డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులందరితో మమేకమై ఉంటూ వారి సలహాలు సూచనలు తీసుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా కార్పొరేటర్లు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలి

### సంగారెడ్డి జిల్లా బి సి కార్య వర్గ సభ్యులు వనరి గారి శ్రీకాంత్



వాయిస్‌టుడే, నర్సాపూర్: జహీరాబాద్ పార్లమెంట్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు వనరి గారి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ అధినేత కె చంద్రశేఖర్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను ప్రకటించడంతో ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి గాలి అనిల్ కుమార్ అన్నారు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన వ్యక్తికి గెలిపియాలని కోరారు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని గెలిపించి పార్లమెంట్ లొ పంపియాలని అని అన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే వ్యక్తి గాలి అనిల్ కుమార్ వారు పేర్కొన్నారు.

# బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి

**మాజీ మంత్రి మల్లారెడ్డికి ప్రయాణికుల సమస్యలు పట్టవా**

**బస్టాండ్ లేక నానా అవస్థలు పడుతున్న ప్రయాణికులు**

**షెడ్ల నిర్మాణాలతో ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడుతున్న అక్రమార్కులు**

**పూర్తిస్థాయిలో షెడ్ల నిర్మాణాలను తొలగించి బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ప్రయాణికుల డిమాండ్**

**బస్టాండ్ నిర్మాణం విషయంలో మల్లారెడ్డికి నిర్లక్ష్యం ఎందుకు**

**మల్లారెడ్డికి తన ఆసుపత్రి భవనంపై ఉన్న శ్రద్ధ బస్టాండు నిర్మాణం పై ఎందుకు లేదు**

**నామ మాత్రపు కూల్చివేతల వెనుక ఆంతర్యం ఏమిటి...?**

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి**




**బస్సుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తూ ప్రయాణికులు వేచి ఉండేందుకు ఇబ్బందికరంగా 434 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేసిన అక్రమ షెడ్ల నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఈ షెడ్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు, బస్టాండ్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయాలని కుటిలయత్నాలకు పాల్పడుతున్న అక్రమార్కుల కబంధహస్తాల నుండి పరిరక్షించి ఈ ప్రభుత్వ స్థలం కబ్జాకు పాల్పడుతున్న అక్రమార్కులపై చట్టపరమైనవి కఠిన చర్యలు తీసుకొని ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం కోసం ఈ స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను అభ్యర్థిస్తున్నారు.**






మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) మార్చి 16 :: ప్రధాన బస్టాండ్ వద్ద గల 434 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ షెడ్ల నిర్మాణాలను తొలగించి బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు, మాజీ మంత్రి మల్లారెడ్డికి జవహర్ నగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న తన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని దక్కించుకోవడం పై ఉన్న శ్రద్ధ మల్లారెడ్డి మా ఆరాధ్య దైవం అన్నట్లు నమ్మిన ప్రజల సౌకర్యార్థం విశాలమైన బస్టాండ్ నిర్మాణం చేపట్టడంపై ఎందుకు లేదని జవహర్ నగర్ ప్రజలు మండిపడుతున్నారు, జవహర్ నగర్ ప్రజలు నా గుండెకాయ లాంటి వారు జవహార్ నగర్ ప్రజలు నాకు తోడుగా ఉన్నంతవరకు నాకు ఓటమి భయం లేదు అని జబ్బులు గుద్దుకునే మల్లారెడ్డికి తనను నమ్మిన ప్రజల ప్రయాణ సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం చేపట్టాలనే విజ్ఞత లేకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

### రెవెన్యూ మున్సిపల్ అధికారులకు నిర్లక్ష్యం ఎందుకు

బస్టాండ్ ప్రాంగణంలో గల 434 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిలో తాత్కాలిక నిర్మాణాలుగా వెలసిన అక్రమ షెడ్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించి ఇట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనపర్చుకోవాల్సిన బాధ్యత అటు రెవెన్యూ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులపై లేదా అనే విమర్శలు స్థానికుల నుండి అనేకమార్లు వినిపిస్తున్నాయి పలు పత్రికల్లో సైతం ఈ ప్రభుత్వ భూమిలో జవహర్ నగర్ ప్రజల ప్రయాణ సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని గత మంత్రి మల్లారెడ్డికి స్థానికులు పత్రిక ప్రకటనల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇంత జరిగినప్పటికీ చట్టానికి సవాల్ విసురుతు అంతా మా ఇష్టం మేమే రాజులం మేమే మంత్రులం అన్న రీతిలో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే ఏకైక లక్ష్యంగా దర్జాగా తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి అమాయక ప్రజల వద్ద అక్రమ మార్గంలోలక్షల్లో అద్దెలు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలను తొలగించకుండా అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబించడం వెనుక ఆంతర్యం ఏమిటీ...? అని స్థానికులు అయోమయానికి గురవుతున్నారు ఎంతో విలువైన ఈ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనే కుట్రలో భాగంగా ఏర్పాటుచేసిన ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలను తొలగించకపోవడంలో దాగి ఉన్న రహస్యం ఏమిటీ...?

### అధికారుల తీరు పట్ల అనుమానాలు

లంచాల రూపంలో లక్షలు వెదజల్లైనా కోట్ల విలువ చేసే ఈ ప్రభుత్వ భూమిని చేజిక్కించుకోవాలనే అక్రమార్కుల కుట్రలకు అధికారులు తలొగ్గి విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారా...? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అధికారులు ఎలాంటి అనుమానాలకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ఎడల గతంలో తహసిల్దార్ లు దేవుజా గౌతమ్ కుమార్ నాగమణి లతోపాటు ఆర్ఐ స్వర్ణలతారెడ్డి ఈ ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించి ఈ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా గుర్తించి ఏర్పాటుచేసిన సూచిక బోర్డులు ఏలా కనుమరుగయ్యాయి అధికారికంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసినప్పటికీ అధికారుల ఆంక్షలను బేకాథర్ చేస్తు దౌర్జన్యంగా సూచిక బోర్డులను తొలగించి ఏదేచ్ఛగా నిర్మించిన అక్రమ షెడ్ల నిర్మాణాల విషయంలో అధికారులు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా నామమాత్రపు కూల్చివేతలతో వెనుదిరుగుతు విధి నిర్వహణలో అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు అనడానికి నిలువెత్తు నిదర్శనం పై కప్పు నేలగూలకుండ కమర్షియల్ షెటర్లు ధ్వంసం కాకుండా ఒక వైపు గోడను తొలగించిన నిర్మాణం నిలువెత్తు నిదర్శనం కాదా నేటి వరకు ఈ అక్రమ నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు అధికారులు విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారు అనడానికి ఇంకా ఏం నిదర్శనాలు కావాలి ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలు నిదర్శనాలు కాదా...? అనే నిలదీతలు అధికమవుతున్నాయి ఇప్పటికైనా 434 సర్వే నెంబరు కు చెందిన ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ షెడ్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించి ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణకు పాల్పడుతున్న అక్రమార్కులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో నివాసితులై ఉన్న మూడు లక్షల మంది ప్రజల ప్రయాణ సౌకర్యార్థం విశాలమైన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## హీరో మోటోకార్ప్ హైదరాబాద్‌లో రెండు కొత్త ప్రీమియం మోటార్ సైకిళ్లను విడుదల

**మావ్రిక్ 440 ఆధునిక రోడ్‌స్టర్ సౌందర్యం మరియు బలమైన స్టైలింగ్‌తో**

**అసాధారణమైన మైలేజీతో ప్రీమియం మరియు స్టైలిష్ ఎక్స్‌ట్రీమ్ 125R**

ప్రపంచంలోని అతిపెద్ద స్కూటర్లు మరియు మోటార్‌సైకిళ్ల తయారీదారు అయిన హీరో మోటోకార్ప్ తన వినియోగదారులకు ప్రపంచ-స్థాయి ఉత్పత్తులను అందించాలనే దాని నిబద్ధతపై ఆధారపడి, హైదరాబాద్ లో రెండు కొత్త ఉత్తేజకరమైన ప్రీమియం మోటార్‌సైకిళ్లను విడుదల చేసింది - మావ్రిక్ 440 మరియు ఎక్స్‌ట్రీమ్ 125ఆర్.

మావ్రిక్ 440 ఎగువ ప్రీమియం విభాగంలోకి కంపెనీ ప్రవేశాన్ని సూచిస్తుంది, అయితే ఎక్స్‌ట్రీమ్ 125R 125cc సెగ్మెంట్‌లో దాని ఉనికిని బలపరుస్తుంది. మావ్రిక్ 440 బేస్, మిడ్ మరియు టాప్ అనే మూడు వేరియంట్‌లలో హీరో మోటోకార్ప్ డీలర్‌షిప్‌ల వద్ద రూ. రూ. 199000/- (బేస్), రూ. 214000/- (మధ్య) మరియు రూ. 224000/- (ఎగువ).



కొత్త ఎక్స్‌ట్రీమ్ 125R హీరో మోటోకార్ప్ డీలర్‌షిప్‌ల వద్ద IBS మరియు ABS అనే రెండు వేరియంట్‌లలో రూ. 96520 /- మరియు రూ. 102020/- వరుసగా.

హీరో మోటోకార్ప్ ఔత్సాహికులకు ప్రత్యేక ఫస్ట్-రైడ్ అనుభవం ద్వారా మావ్రిక్ 440 యొక్క శక్తి, పనితీరు మరియు చురుకుదనాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని అందిస్తోంది. నగరంలోని అధీకృత హీరో డీలర్‌షిప్‌ల ద్వారా కస్టమర్‌లు మావ్రిక్ 440ని టెస్ట్-రైడ్ చేయవచ్చు. మోటార్‌సైకిల్ డెలివరీలు ఏప్రిల్ 2024 నుండి ప్రారంభమవుతాయి.


## బీమా చేయండి ధీమాగా ఉండండి

**బాధితుని కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చెక్ అందజేత**




వాయిస్ టుడే (మార్చ్ 19) జడ్చర్ల టౌన్: బీమా పాలసీ చేయడం వల్ల కుటుంబానికి ఆర్థికపరమైన భరోసా ఉంటుందని జడ్చర్ల ఎస్ఐ చంద్రమోహన్, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీహరి అన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం జడ్చర్ల కు చెందిన మహేష్ ఫుట్ వేర్ షాప్ తో జీవనోపాధి పొందుతున్నారు. నెల రోజుల క్రితం మహేష్ (35) గుండెపోటుతో మృతి చెందారు. శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ తీసుకున్నారు సహజ మరణం బీమా పాలసీ మొత్తం రూ .5 లక్షల 84 వేలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్ , సేల్స్ అధికారి యాదగిరి,సిబ్బంది ఎంపీటీసీ శేఖర్ గౌడ్, రాజ మల్లారెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్,శ్రీశైలం, జంగయ్య పర్వతాలు, మమత, ఉదయ్ కుమార్ రెడ్డి ,వెంకట్ రాములు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పర్వతాపూర్ మైసమ్మ ఆలయాన్ని సందర్శించి యెన్నం శ్రీనివాసరెడ్డి తదితరులు



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : నవాబుపేట్ మండలం పర్వతాపూర్ మైసమ్మ దేవాలయంలో మంగళ వారం మహబూబ్ నగర్ నియోజకవర్గం ఎం ఎల్ ఏ యెన్నం శ్రీనివాస్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఎంఎల్ఏ దంపతులకు వేద మంత్రాలతో ఆశీర్వాదము ఇచ్చి అమ్మవారి శేష వస్త్రం తో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# సింగరేణి అధికారులతో సమీక్ష నిర్వహించిన డైరెక్టర్ & ఆపరేషన్ ఎన్ వి కె శ్రీనివాస్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి19) జిఎం(పర్సనల్)లు, అన్ని ఏరియాల పర్సనల్ లా డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సింగరేణి డైరక్టర్ (పా & ఆపరేషన్స్) ఎన్.వి.కే శ్రీనివాస్ సింగరేణి ప్రధాన కార్యాలయము, కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారమున సింగరేణి అన్ని ఏరియా ల పర్సనల్ మరియు న్యాయ శాఖల అధికారులతో సింగరేణి వ్యాప్తముగా ఉన్న పెండింగ్ లొ గల కోర్టు కేసులపై డైరక్టర్ (పా & ఆపరేషన్స్) ఎన్.వి.కే.శ్రీనివాస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ కు సింగరేణి ప్రధాన కార్యాలయము నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం బి.హనుమంత రావు, జిఎం(పర్సనల్) ఈఈ & సిఎస్ఆర్ కవితా నాయుడు మరియు జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డైరక్టర్ (పా & ఆపరేషన్స్) ఎన్.వి.కే.శ్రీనివాస్ మాట్లాడుతూ కంపెనీ వ్యాప్తంగా వివిధ విషయాలకు సంబంధించిన కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా పర్సనల్ డిపార్ట్మెంట్ ల జనరల్ మేనేజర్లు , పర్సనల్ మరియు లా విభాగాల అధిపతులకు సంబంధిత సిబ్బందికి ఖచ్చితమైనటువంటి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి వివిధ ఏరియాలలో పెండింగ్ కేసుల వివరాలు పైన ఆరా తీసి వారందరికీ కూడా సలహాలు సూచనల ను సంబంధిత అధికారులకు తెలిపారు. అదే విధముగా అన్ని ఏరియాల కోర్ట్ కేసులకు సంబంధించి వివరాలను పొందు పరచటానికి ప్రత్యేక వెబ్ పోర్టల్ ను రూపొంధించమని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కార్పొరేట్ ఏరియా నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్ సి కె బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం బి హనుమంతరావు, జిఎం(పర్సనల్) ఈఈ &సిఎస్ఆర్ కవిత నాయుడు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం లు అజయ్ కుమార్, కే.నారాయణ రావు, వైవిఎల్ వర ప్రసాద్, డిజిఎం(ఐటి) హరి శంకర్, డిజిఎం(లా) ప్రదీప్, పర్సనల్ మేనేజర్ సివిఎస్. మూర్తి, బి.రాజగోపాల్ డివై.పిఎం లు ఎల్.తిరుపతి మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## గత రబీకి సంబంధించిన ధాన్యాన్ని బిడ్డర్లకు ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా అప్పగించాలి

### రైస్ మిల్లర్లను అదేశించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో మార్చ్ 19 వాయిస్ టుడే: గత రబీకి సంబంధించిన ధాన్యాన్ని బిడ్డర్లకు ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా అప్పగించవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైస్ మిల్లర్లను కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022- 23 రబీకి సంబంధించి 1.61వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేసి బిడ్డ ర్లకు కేటాయించిందని అన్నారు. జిల్లాలోని 85 రైస్ మిల్లర్లకు కేటాయించిన రబీకి సంబందించిన అట్టి ధాన్యాన్ని ఎటువంటి సాకులు, ఇబ్బందులు పెట్టకుండా బిడ్డర్లకు అప్పగించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా 2023-24 ఖరీఫ్ కు సంబంధించిన రైస్ బీమిల్లర్లకు కేటాయించిన 4. 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆ రైస్ మిల్లు సామర్థ్యం మేరకు ప్రతి రోజు మరాడించి ప్రభుత్వానికి అప్పగించవలసినదిగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇంచార్జి పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, రైస్ మిల్లుల సంఘం జిల్లా అధ్యక్షులు లింగం, డివిజన్లలోని అధ్యక్షులు, కార్యదర్శులు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలి

### మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా, మార్చ్ 19: పాలమూరు /పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మహబూబ్ నగర్ లోని కాళీకాంబ కళ్యాణమండపం లో జరిగిన విస్తృత స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నరేంద్రమోది ని మళ్ళీ ప్రధానిని చెయ్యడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఒక అభ్యర్థిగా పని చెయ్యాలన్నారు, ఈసారి ప్రజల్లో మళ్ళీ ఈ ఓటు మోదీ కోసమే మళ్ళీ బిజెపి సర్కార్ కావాలి అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మాజీ ఎం.ఎల్.సి రాంచందర్ రావు, పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి చితరంజన్ దాస్, క్రమశిక్షణ సంఘం నాయకులు నాఘురావు నామోజీ, పార్లమెంట్ కో కన్వీనర్ నర్సింహా గౌడ్, పార్లమెంట్ కో - కన్వీనర్ బీమ్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నారాయణ్ పేట్ జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు, మహబూబ్ నగర్ మాజీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మ చారి, వనపర్తి మాజీ జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావుకి ఆత్మీయ గణ సన్మానం





(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి19) తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు వేడుకలు కొత్తగూడెం క్లబ్‌లో అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరయ్యారు మహిళలు నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ తోని పోటీపడి మరి అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని మహిళలు ఉద్యోగాలలో రాజకీయాలలో మరియు కుటుంబ పోషణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని ఉద్యోగస్తులైన మహిళా అధికారులు తమ ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ పోషణ కూడా చూసుకుంటూ ముందుకు వెళ్తున్నారని వారి సహకారం ఓపికకు చేతులెత్తి మొక్కలని సూచించారు అందరూ మహిళలకు కుటుంబ వ్యవహారాలలో ఉద్యోగ వ్యవహారాలలో సహకరించి వారికి ఉన్న సమస్యలను అర్థం చేసుకొని ముందుకు సాగాలని కోరారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా అధికారులలో సగభాగం మహిళలు ఉండటం జిల్లా పాలనాధికారిగా మహిళా జిల్లా నీ ముందుకు నడిపించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ని ప్రత్యేకంగా అభినందించారు జిల్లాలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు ఉపాధ్యాయులు మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వారందరి సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో నడుస్తుందని వివరించారు మహిళా అధికారులకు రావలసిన కల్పించవలసిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని వివరించారు భద్రాద్రి కొత్తగూడెం గెజిటెడ్ అధికారులు సమావేశం కావడానికి వారి సమస్యలను చర్చించడానికి కనీసం యూనియన్ కార్యాలయాలు కూడా అందుబాటులో లేవని వాటిని ప్రభుత్వం మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధికారులకు వివిధ డిపార్ట్మెంట్లో పని చేసే మహిళా అధికారులకు వారి సేవలను గౌరవిస్తూ సన్మానించడం జరిగింది అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేద మహిళ విద్యార్థులకు సుమారు 40 మందికి నూతన వస్త్రాలు టీజీవో తరపున బహుకరించటం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు అన్ని సంఘాల నాయకులు సభ్యులు ఏలూరు శ్రీనివాసరావు ని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి విజయ్ కుమార్ కార్యదర్శి కష్టాల వెంకటేశ్వర్లు కోశాధికారి బీదస్రు అసోసియేషన్ అధ్యక్షులు అబ్రహం డివిజన్ అధ్యక్షులు జై తిరుపతి కార్యదర్శి ఎన్ కనకదుర్గ మహిళా అధ్యక్షురాలు జిల్లా అధికారులు దుర్గమ్మ రుక్మిణి దేవి విజేత తిరుమలేష్ యు శ్రీనివాస్ ధన్సింగ్ ఎం శ్రీనివాస్ మోదుగ వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా టీజీవో కార్యదర్శి యాదాద్రి టీఎన్జీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమర్ నేను రామారావు కార్యదర్శి చైతన్య భార్గవ్ వివిధ సంఘాల ఉద్యోగ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# పేదల హక్కుల సాధన కోసం పోరాడేది కమ్యూనిస్టులే

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



దంతాలపల్లి, 19 మార్చి 2024 (వాయిస్ టుడే న్యూస్) పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు, ఉపాధి సాధన కోసం నిజాయితీగా పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు దక్కలేదని ,ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని నూతన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిజమైన పేదలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాల వలన నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, నిరుద్యోగిత 24% అయిందని, వికసిత భారత్ పేరుతో దేశంలో పేద, మధ్య తరగతి వారిపై పన్నులు మోపి కార్పొరేట్లకు సంపద దోచిపెడుతున్నారని ,ప్రపంచ కుబేరులలో భారత్ కుబేరుల సంఖ్య పెరిగిపోతుందని, దేశంలో పేదరికం అంతకంతకు పెరుగుతుందని, మత విద్వేష రాజకీయాలతో పాలన సాగిస్తూ ప్రజలను మాయ చేస్తున్న మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు తురక రమేష్, సారయ్య, మురళి, సోమారపు వెంకటయ్య, కృష్ణ, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయానికి ఇన్వర్టర్ వితరణ

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి19) కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా గ్రంథాలయమునకు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో ఇన్వర్టర్ వితరణ చేశారు . ఈ సందర్భంగా అధ్యక్షులు దారా నగేష్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు జిల్లా గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల అవసరాలు నిమిత్తం ఇన్వర్టర్ ను వితరణ చేస్తున్నామని ఆయన అంటూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు డి. వరలక్ష్మి దేవి , జి. మణి మృదుల , ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ , ఆర్యవైశ్య సంఘ సభ్యులు దారా రమేష్ , కొయ్యడా నగేష్ , నరేంద్రుల రుషి కుమార్ , జూలూరి ఆనంద్ , దారా శీను , గణేష్ , కిరణ్ , పాఠకులు పాల్గొన్నారు .



## కామారెడ్డి జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, మనీ మేనేజ్మెంట్ అంశాలకు సంబంధించి వ్యాసరచన పోటీలు

కామారెడ్డి బ్యూరో మార్చ్ 19 (వాయిస్ టుడే) 2023-2024 సంవత్సరానికి కామారెడ్డి జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, మనీ మేనేజ్మెంట్ అంశాలకు సంబంధించి నిర్వహించిన వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం నినాదాలు రాయడం వంటి అంశాలలో అడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని జి. రక్షిత, ఎనిమిదవ తరగతికి చెందిన శృతిక మొదటి స్థానాలను పొందారు. మంగళవారం జరిగిన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులకు బహుమతులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ భార్గవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి దళిత శ్రేణులు తరలిరండి

### తెలంగాణ రాష్ట్ర పిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- హైదరాబాదులో ఈనెల 21న గురువారం రోజున జరిగే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళిత ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు అందరు కూడా ప్రమాణ స్వీకారానికి అధిక సంఖ్యలో తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర పిసిసి (ఎస్సీ డిపార్ట్మెంట్ ) కన్వీనర్ పులిగిల్ల బాలయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పులిగల బాలయ్య భువనగిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వంద రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆరు గ్యారంటీలు అమలుపరుస్తూ దళితులకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేయడం లో భాగంగాలో నగరి గారి ప్రీతం కు తెలంగాణా రాష్ట ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ భువనగిరి మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, భువనగిరి మండల ఉపాధ్యక్షులు చుక్క స్వామి,మైలారం వెంకటేష్, మండల కార్యదర్శి బోల్లేపల్లి అశోక్, తెలంగాణ భూ సంరక్షణ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పగడ్బందీగా పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహించాలి

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



కామారెడ్డి బ్యూరో మార్చి19 వాయిస్ టుడే: ప్రశాంత వాతావరణం లో పగడ్బందీగా పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , విద్యాశాఖ కమిషనర్ దేవసేన 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో మంగళవారం సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సెల్ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారని తెలిపారు.10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు జరపాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి లీకేజీలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల నుంచి తొలగించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదవుతాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు చేపట్టామన్నారు.ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్షలు జరపాలని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సెల్ కాన్ఫరెన్స్లో డీఈఓ రాజు , సహాయ కమిషనర్ ఎన్. లింగం, అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ కమిటీని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి19) మెడికల్ కాలేజీలో విద్యార్థులు హాస్టల్లో కనీస సౌకర్యాలు లేవని,హాస్టల్ ఫుడ్ నాణ్యత లేదని,త్రాగునీరు సక్రమంగా అందించడం లేదని, మెస్ చార్జీలు వసూలు చేస్తున్నారని, అధిక బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రిన్సిపల్, అసిస్టెంట్లు క్రమశిక్షణ నెపంతో రాత్రులు హాస్టల్ క్యాంపస్ లోకి ప్రవేశించి, వీడియోలు రికార్డ్ చేస్తూ బెదిరిస్తూ విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు క్రీడలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి కూడా అనుమతించడం లేదని భద్రాద్రి కొత్తగూడెం లోని మెడికల్ కాలేజీ ఎదుట, కలెక్టరేట్ ఎదుట వైద్య కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు సోమవారం ధర్నా చేశారు. దీనికి సంబంధించి ఎస్. ప్రసూన రాణి జడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షతన విచారణ కమిటీని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో యు. శ్రీనివాసరావు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ మరియు కే. సూర్యనారాయణ జిల్లా ఉద్యానవన అధికారి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ పై ఆరోపణలపై విచారణ జరిపి మార్చ్ 22 సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు.

## స్మశాన స్థలంలో అక్రమ గ్రావెల్ త్రోలకాలను భాద్యతగా అడ్డుకోండి



వాయిస్ టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల: చర్ల పట్టణ ప్రజలారా అప్రమత్తం అవ్వండి. మనకెందుకులే అనుకుంటే భవిష్యత్తులో మనకు స్మశానం కరువవుతుంది. గ్రావెల్ అడ్డగోలు త్రోలకాల కారణంగా ఎవరయినా చనిపోతే దహణం లేదా ఖననం చేయడానికి స్దలం కరువవుతుంది. ఇప్పటికే శ్మశానవాటికలో 20 అడుగుల లోతుతో భారీగా గోతులు తవ్వారు. స్దలం లేక ఇప్పటికే రోడ్డుపక్కన శవాల అంత్యక్రియలు చేస్తున్నారు. సుమారు 10 సెంట్ల స్థలంలో దాదాపు 15, 20 శవాలను దహణం చేయాల్సిన దుస్దితి. గత ఏడాది నుండి ఎంత మొత్తుకుంటున్నా ఏవరూ పట్టించుకోవడం లేదు. ఇలాగే తవ్వకాలు జరిపితే భవివ్యత్తులో వర్షాకాల సమయంలో శవాలను గోతులలో పడేసి వెల్లే పరిస్దితి ఉంటుంది. ఇకనయినా మేల్కొనండి. స్మశాన స్థలంలో అక్రమ గ్రావెల్ త్రోలకాలను భాద్యతగా అడ్డుకోండి. మనకెందుకులే అనుకుంటే రేపు మనం చనిపోతే ఆరడుగుల స్దలం కరువవుతుంది. గ్రావెల్ త్రోలకాలకు వ్యతిరేకం కాదు. స్మశాన వాటికలో తప్ప భయటి ప్రాంతాల నుండి గ్రావెల్ త్రోలకాలు జరిపితే అభ్యంతరం లేదు. ఈ సమస్యపై చర్ల, లక్ష్మి కాలని గ్రామ పంచాయతీలు, రెవిన్యూ అదికారులు దృష్టి పెడతారని ఆశిస్తున్నాము.

## శ్రమ ఒత్తిడికి గురి అవుతున్న దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్




వాయిస్ టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్‌కి ఒక్కరే ఆపరేటర్. ఈవిషయంపై జిల్లా మానవహక్కుల సంఘము అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ మాట్లాడుతూ గత రెండు నెలల నుండి విధుల్లోనే ఆపరేటర్ కారం శ్రీను ఇంటి మొఖం చూడలేదు భార్య పిల్లలు చూడలేదు ఇంటి నుండి ఫోన్ వచ్చిన వేరే ఆపరేటర్ లేక విధుల్లోనే ఇరక్కపోయిన ఈ సబ్ స్టేషన్ ఆపరేటర్. శ్రమ ఒత్తిడికి గురి అవుతున్న దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ ఆప్ రేటర్, రెండు నెలల నుండీ ఇప్పటివరకూ పనికాలములో ఒక ఆపరేటర్ రోజుకు 8గంటలు సమయం కానీ 24 గంటలు పని చేస్తున్న తీరు శ్రమకుమించి శ్రామికుల చట్టాలకు విరుద్ధంగా పని చేపిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు అని మండిపడ్డారు. ఒక ఆపరేటర్ 8 గంటలు డ్యూటీ చేయాల్సి ఉంటుంది.ఈ సబ్ స్టేషన్లో గతంలో నలుగురు ఆప్ రేటర్లు వుండేవారు కానీ ఇప్పుడు 24 గంటలకు వక్కరే అప్ రైటర్ ఇక్కడ ఆప్ రేటర్ల నియమించడం ఎంతో అవసరం ఆప్ రేటర్లను నియమించాల్సిన ఉన్నత విద్యుత్ అధికారులు దృష్టి సరించకుండా... ఒక అప్ రేటర్ ని 24 గంటలు వాడటం రెస్ట్ ఇవ్వకుండా శ్రమ ఒత్తిడి కి మానసిక ఆరోగ్య సమస్యల ఒత్తిడికి గురిచేస్తూన్నా విద్యుత్ శాఖ అధికారులు..అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా విద్యుత్ శాఖ అధికారులు ఆపరేటర్ల ను నియమించి శ్రమ సమయం శ్రామికుల విలువలను కాపాడాలని కోరారు. అలాగే ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న దుమ్ముగూడెం ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ వేసవికాలంలో వచ్చే ఈదురు గాలులకు, వడగాళ్లకు,అకాల వర్షాలకు,విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు ఎంతో అవసరం కావున సిబ్బంది ని ఆప్ రేటర్ల ను పెంచే ఆలోచన చేయాలని జిల్లా ఉన్నత విద్యుత్ శాఖ అధికారులు ఈ దుమ్ముగూడెం సబ్ స్టేషన్ పై దృష్టి సారించాలని సూచించారు.

## కమ్యూనిస్టుల నిజాయితీని ప్రజలు గుర్తించాలి

### సిపిఐ ధనుంజయ నాయుడు




సూర్యాపేట ,మార్చి 19(వాయిస్ టుడే ప్రతినిధి) కమ్యూనిస్టుల నిజాయితీని ప్రజలు గుర్తించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారంనాడు ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఎలక్ట్రోరల్ బార్ల ద్వారా దేశంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు వందల,వేల కోట్ల రూపాయలు పార్టీ ఫండ్ అందుకున్నాయని కేవలం దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలు మాత్రమే నిజాయితీతో ఉన్నాయని ఆయన అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్లతో కాషాయ పార్టీకి 7,720 కోట్లు సమకూర్చుకుందని 1400 కోట్లతో తృణమూల్ కాంగ్రెస్ రెండవ స్థానాల్లో నిలిచిందని కానీ ఆ రెండు పార్టీలు ఒకరినొకరు మీరంటే మీరే అవినీతిపరులని నిందించుకోవడం హాస్యాస్పదగా ఉందని ఆయన అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బిఆర్ఎస్ వైయస్సార్సీపి తెలుగుదేశం మరియు జనసేన పార్టీలు కూడా ఎలక్ట్రోరల్ ద్వారా నిధులు సేకరించుకున్నారని ఒక్క వామపక్ష పార్టీలు మాత్రమే నిజాయితీతో ఉన్నారని ఆయన అన్నారు. రాజకీయాల్లోకి రామున్ని గుంజి ఓట్ల చిప్పలతో ఊరూరు తిరుగుతున్నారని, మతం అనేది వ్యక్తిగత విశ్వాసం మాత్రమే అని ప్రజలు గమనించాలని గత పది సంవత్సరాల కాలంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకొని ఏ పార్టీకి ఓటు వేయాలో ప్రజలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న విష ప్రచారానికి ఎవ్వరూ మోసపోవద్దని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే నల్ల డబ్బు వెనక్కి తెస్తామన్న వాగ్దానం ఏమైందని సంవత్సరానికి కోటి ఉద్యోగాల ఇస్తామన్న వాగ్దానం తో 10 కోట్ల ఉద్యోగాలు ఎంతమందికి ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని40 రూపాయలకే లీటరు పెట్రోల్ డీజిల్ అందిస్తామన్న శుష్క వాగ్దానం ఏమైందని అందువల్ల ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు నియమించిన అధికారులు, బృందాలు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ





కామారెడ్డి బ్యూరో మార్చి 19 వాయిస్ టుడే: జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు నియమించిన అధికారులు, బృందాలు, సిబ్బంది సమన్వయంతో పనిచేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ లు కోరారు. మంగళవారం ఆర్.డి.ఓ.లు, డి.ఎస్పీలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రవర్తనా నియమావళి అమలు పై వర్క్ షాప్ లు ఏర్పాటు చేసి అవగాహన కలిగించాలన్నారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితిలో ఉల్లంగించదవద్దని అన్నారు.

పోలింగ్ మే 13 న పూర్తి ఎండాకాలంలో వస్తున్నందున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీడను ఏర్పాటు చేయాలని, పోలింగ్ బూతులతో సరైన వెలుతురు , మంచినీరు, టాయిలెట్స్, ర్యాంప్, వీల్ చైర్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని అన్నారు. తహసీల్ధార్ లు ముందస్తుగా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి మౌలిక వసతులతో పాటు వల్నరబిలిటీ మ్యాపింగ్ చూడాలన్నారు. ఏప్రిల్ 25 వరకు ఓటర్ల నమోదుకు అవకాశముందని, అప్పటి వరకు వచ్చిన అన్ని ఫారాలను పరిష్కరించాలని, ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలని తహసీల్ధార్లకు సూచించారు. సభలు, సమావేశాలు, వాహనాలు, ఎల్.ఈ.డి. స్క్రీన్ ల ద్వారా ప్రచారానికి, కరపత్రాల ముద్రణకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని అన్నారు. అక్రమంగా తరలుతున్న డబ్బు, మద్యం, కానుకలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయాలని సూచించారు. సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే ఫ్లైయింగ్ స్క్వాడ్ ను అప్రమత్తం చేయాలని, ఆ బృందం కూడా వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. షెడ్యూల్ వెలువడి 72 గంటలు దాటినందున ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబందించిన వాల్ రైటింగ్స్, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు, ఫోటోలు లేకుండా చూడాలన్నారు. 85 సంవత్సరాలు పై బడిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్ద నుండే ఓటు వేసే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని, ఓటు వినియోగం కోసం ఫారం-12 ద్వారా అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న ఓటరు ఎపిక్ కార్డులను వెంటనే పంపిణి చేయవలసినదిగా కలెక్టర్ సూచించారు.

ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ జిలాలోని రెండు అంటారు రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద ఆబ్కారీ,వాణిజ్య పన్నులు,అటవీ, పొలిసు వంటి శాఖల సమన్వయంతో సమీకృత చెక్ పోస్ట్ ను ఏర్పాటు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చేసి డబ్బు, మద్యం, కానుకలు వంటి తరలింపులను గుర్తించి స్వాధీన పరచుకోవడంతో పాటు కేసులు నమోదు చేయాలని అన్నారు. పొలిసు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సరిగ్గా ప్రవర్తనా నియమావళి సరిగ్గా అమలు జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.డి.ఓ.లు, మునిసిపల్ కమీషనర్లు, తహసీల్ధార్లు తదితరులు పాల్గొన్నారు.




## కోడ్ ఉన్నందున శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టవద్దు

### కొనసాగుతున్న పనులు, టెండర్ ప్రక్రియ, ప్రారంభం చేపట్టని పనుల వివరాలు అందించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

సూర్యాపేట, మార్చి 19 వాయిస్ టుడే(ప్రతినిధి) జిల్లాలో లోక్ సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వివిధ శాఖల ద్వారా నాన్ స్ట్రాట్ ( పనులు ప్రారంభించనవి) పనుల వివరాలను సత్వరమే అందచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, నోడల్ అధికారి సతీష్ కుమార్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ కు ముందు జరుగుతున్న పనులు అలాగే కోడ్ తదుపరి ఉన్న పనులు, టెండర్ ప్రక్రియలో గల పనుల వివరాలు సత్వరమే అందించాలని సూచించారు. జిల్లాలో మోడల్ కోడ్ కాండక్ట్ అమలులో ఉన్నందున నాలుగు నియోజక వర్గాల్లో ఎక్కడ కూడా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టరాదని సూచించారు. కోడ్ కు ముందు జరుగుతున్న పనులు యధావిధిగా కొనసాగింపులు చేసుకోవచ్చని సూచించారు. పనులు టెండర్ ప్రక్రియలో ఉన్న నివేదికలో చూపాలని, అలాగే ఎన్నికల నిబంధనలకు విరుద్దంగా పనులు చేపడితే బాద్యులను చేస్తామని సూచించారు. నీటి పారుదల, రోడ్డు భవనాల శాఖ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీలు వ్యవసాయ శాఖ, యస్.సి, బి.సి వెల్ఫేర్ తదితర శాఖల పనుల పై సమీక్షించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూడాలని అలాగే ఈ సమస్యపై రాష్ట్ర స్థాయిలో చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఈ.ఈ పి.ఆర్. .వేంకటేశ్వర రావు,ఈ ఈ ఇరిగేషన్.రమేష్, ఈ.ఈ. ఆర్ అండ్ బి. G భాస్కర్ రావు, రమేష్, మున్సిపల్ కమీష్నర్ శ్రీనివాస్,ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి పట్టువేత



చేవెళ్ల...మార్చి 19(వాయిస్ టుడే)శంకర్ పల్లి మండలంలో మద్యం అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శంకర్ పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ పల్లి మండలం లక్ష్మారెడ్డి గూడ గ్రామానికి చెందిన గౌండ్ల గోపాల్ గౌడ్(65).తండ్రి బాలయ్య, అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 5940/- విలువగల 30 క్వార్టర్ సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## వాహనాలకు వెనక ముందు నెంబర్ ప్లేట్లు కచ్చితంగా ఉండాలి

### ఎంవిఐ చట్టం ప్రకారం వాహనాల నెంబర్ ప్లేట్లు ఉండాలి...

### వాహనాలపై మూడు చాలాన్ల కంటే ఎక్కువ ఉంటే వాహనం సీజ్ చేయబడుతుంది...



కామారెడ్డి బ్యూరో మార్చ్ 19 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దెవునిపల్లి పొలిస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 130 వాహనాలు సీజ్ చేస్తామని దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ రాజు తెలిపారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లను వెనక బాగము,ముందు భాగం కచ్చితంగా మోటర్ వాహనాల చట్టం ప్రకారము నెంబర్ ప్లేట్లను బిగించుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ శాతం నెంబర్ ప్లేట్లు లేని వాహనాల ద్వారానే దొంగతనాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనాలపై 3 చాలన్ల కంటే ఎక్కువగా ఉన్నట్లయితే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ప్రతి వాహనానికి హెల్మెట్, ఇన్సూరెన్స్ ,ఆర్ సి, లైసెన్స్ తప్పనిసరి ఉండాలని అన్నారు 18వ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు పోలీసులకు సహకరించగలరు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు 50 వేల కంటే ఎక్కువ రూపాయలను వెంట తీసుకెళ్లకూడదని ఒకవేళ అత్యవసర పరిస్థితుల ఉంటే వాటికి సరియైన ఆధారాలు చూపించాలని చెప్పారు

## మల్లు స్వరాజ్యంకు నివాళులు



సూర్యాపేట, మార్చి 19(వాయిస్ టుడే ప్రతినిధి). సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో..... తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, ఎల్గూరి గోవింద్, చిన్నపంగా నరసయ్య, నాయకులు వల్లపు దాసు సాయికుమార్, మామిడి సుందరయ్య, బొమ్మిడి లక్ష్మీనారాయణ, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## సాగు భూముల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ లో జరిగే "భూ సదస్సు"ను జయప్రదం చేయండి

కోదాడ/నడిగూడెం ,మార్చ్19 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రైతాంగ సమితి ఆధ్వర్యంలో మార్చి 23న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే సదస్సును జయప్రదం చేయాలనీ , ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, వ్యవసాయ ప్రొఫెసర్ అల్తాఫ్ జానయ్య, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రైతు స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి పాల్గొంటారనీ,భూ సమస్యల పరిష్కార సదస్సును జయప్రదం చేయాలని , నడిగూడెం మండలం రామాపురంలో మంగళవారం కరపత్రాల విడుదల చేశారు. తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, రైతాంగ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, జిల్లా నాయకులు రామకృష్ణ, వీరస్వామి, వీరయ్య, కోటయ్య, మన్యం, గురువయ్య, సంధ్య, లక్ష్మక్క, ధనమ్మ తదితర భూ బాధిత రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు పరిష్కరించాలి

### అక్రమ కార్యకలాపాలు, ఓపెన్ డ్రింకింగ్, జూదం ను అరికట్టాలి

### అనుమతి పత్రాలు లేకున్నా, మద్యం మత్తులో, నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేస్తే వాహనాలు సీజ్ చేయాలి

### ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్



సూర్యాపేట, మార్చి 19(వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ సూర్యాపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా పెండింగ్ కేసులు, ఎన్ఫోర్స్మెంట్, తనిఖీలు, డయల్ 100 పిర్యాడులపై స్పందన, నిఘా నేత్ర ఏర్పాటు, దొంగతనం కేసులు రికవరీ, రోడ్డు భద్రత చర్యలు మొదలగు అంశాలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సంధ్బంగా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ మాట్లాడుతూ పెండింగ్ కేసులు పరిశీలించాలని, కోర్టు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని తెలిపినారు. డయల్ 100, పిర్యాదుల పై స్పందన వేగంగా ఉండాలని బ్లూ కొల్ట్స్ సిబ్బంది విధులు సమర్ధంగా నిర్వహించాలని కోరారు. రోడ్డు భద్రత విషయంలో నిత్యం తనిఖీలు చేస్తూ ఎన్ఫోర్స్మెంట్ కటినంగా నిర్వహించాలని మద్యం మత్తులో, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే జరిమానాతో పాటుగా వాహనాలు సైతం సీజ్ చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటుగా ఇతర ప్రధాన పట్టణ కేంద్రాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రెగ్యులేషన్ చేయాలని అన్నారు, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం సంభందిత అధికారులతో సమన్వయంగా పని చేస్తూ ప్రమాదాలకు గల కారణాలకు నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓపెన్ డ్రింకింగ్, అక్రమ రవాణా, అక్రమ కార్యకలాపాల పై, గంజాయి రవాణా, వినియోగం పై చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని నివారించడం కోసం అనుక్షణం కృషి చేయాలని అన్నారు. సిబ్బంది టీమ్ వర్క్ చేస్తూ, ప్రజలతో మంచి సంభందాలు కలిగి లక్ష్యం కోసం పని చేయాలని కోరినారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పటిష్టంగా ఎన్నికల నియమావళి అమలు చేయాలని, సిబ్బంది అందరూ బాగా పని చేయాలని అన్నారు. ఎన్నికల సభంద కేసుల్లో ఉన్న వారిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశం నందు సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి, మట్టయ్య, రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, కోర్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



సూర్యాపేట : మార్చి 19(వాయిస్ టుడే ప్రతినిధి.). వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారంసూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయుని గూడెం లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, తుంగతుర్తి మాజీ శాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు నిర్మించిన మల్లు స్వరాజ్యం స్మారక కళా వేదికను ఆయన ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ తరానికి ఆమెఒక స్ఫూర్తి అని ఆమె పోరాటం అందరికీ ఆదర్శం అని అన్నారు. తుపాకీ పట్టి నిజాం కడగల్లాలించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు. ఆడవాళ్లు అబలలు కాదు సభలు అని నిరూపించిన యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దుర్మార్గంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు వస్తుందన్నారు. ఇది ఆనాటి అమరవీరుల త్యాగానికి ద్రోహం చేసినట్టునని బిజెపి పై మండిపడ్డారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని అన్నారు. దేశంలో బిజెపి మతసామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్న కుట్రలను అడ్డుకోవడానికి లౌకికవాద శక్తులు, రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని కోరారు. దేశానికి బిజెపి ప్రమాదకరమైతే అత్యంత ప్రమాదకరం దానిఆర్ఎస్ఎస్ భావజాలం అన్నారు. నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజమని ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అన్నారు.నాడు తుంగతుర్తి నియోజకవర్గం లో జరిగిన దాడులను, ఘర్షణలు హత్యల నుండి పార్టీ క్యాడర్ ను కాపాడిందన్నారు. నేటి యువత కు ఆమె జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణలో మొట్టమొదటగా తుపాకీ పట్టిన మహిళాగా మల్లు స్వరాజ్యం కీర్తి ఘటించారని అన్నారు. మల్లు స్వరాజ్యమును పట్టిస్తే 10000 బహుమతి ఇస్తానని ఆనాడు నైజాం ప్రకటించడం అంటే ఆమె ఎంత గొప్పగా పోరాడారో అర్థం అవుతుందన్నారు. మహిళ ఉద్యమానికి మల్లు స్వరాజ్యం దిక్సూచిగా దిగిచారని అన్నారు. తన జీవితాంతం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన మహా నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ పోరాటం జరిగితే అక్కడ మల్లు స్వరాజ్యం ప్రత్యక్షమయ్యే వారిని పూర్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర మరోలిందన్నారు. మహిళలకు సంపూర్ణ స్వరాజ్యంరావాలని ఆమె నిరంతరం తపించేవారని ఆ దిశగా అనేక ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు.

చట్ట సభలకు వన్నెతెచ్చిన మహానేత మల్లు స్వరాజ్యం అన్నారు. ప్రస్తావిస్తే అధికార పార్టీ నాయకులు హడలిపోయే వారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. మహిళ అయినప్పటికీ పురుషులతో ఏమాత్రం తీసుకొని విధంగా పని చేశారని అన్నారు. నిస్వార్థంగా ఈ ప్రాంత ప్రజల మనసును దోచుకున్న నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. నేడు దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు ప్రతి మహిళ మల్లు స్వరాజ్యం కావాలని పిలుపునిచ్చారు. స్వరాజ్యం అంటే వ్యక్తి కాదు మహా శక్తి ఆమె ఒక ఉద్యమ కిరణం అని అన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ రాజకీయ నాయకురాలు పాదూరి కరుణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరి రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డాక్టర్ మల్లు అరుణ్,సిపిఎం పార్టీ త్రీ టౌన్ కార్యదర్శిమేకన పోయిన శేఖర్,11వ వార్డు కౌన్సిలర్ఎడ్ల గంగాభవాని, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్గూరి వెంకటేశం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుముత్యాల పిచ్చయ్య,ప్రముఖ న్యాయవాది మల్లు కపోతం రెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు మల్లు వెంకటరామిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులుకాసర్ల వీరారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు మందడి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ కామల్ల లింగయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులుమాణిక ఎల్లయ్య,నారాయణ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కోర్టును సందర్శించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 19 2024 (వాయిస్ టుడే) : పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన న్యాయ సంబంధిత విషయాలపై విద్యార్థులకు అవగాహనలో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ విద్యార్థులు మంగళవారం బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించారు. కళాశాల క్షేత్ర పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టీ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కోసం కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకులు కే సమ్మక్క ఆధ్వర్యంలో బిఏ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు మంగళవారం ఉదయం కళాశాల నుంచి బయలుదేరి బెల్లంపల్లి పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు చేరుకున్నారు. అక్కడ జడ్జి జానమంచి ముఖేష్ ని కలిసి కోర్టు నిర్వహణ న్యాయ సంబంధిత విషయాల గురించి అక్కడి సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి అనేక కార్యక్రమాలు ముందు ముందు కూడా చేపడుతామని ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 19 2024 (వాయిస్ టుడే) : బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మురుకూరి బాలాజీ ధనలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా దాతలు ఇంగు భాగ్యలక్ష్మి, ఓదెల ధనలక్ష్మి ,చింతం వరలక్ష్మి, సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



## లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో 6 చెక్ పోస్ట్ లు ఏర్పాటు

**చెక్ పోస్ట్ ల వద్ద 24/7 పకడ్బందీగా తనిఖీలు**

**చెక్ పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 19 వాయిస్ టుడే ప్రతినిధి :లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో 06 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి మద్యం,డబ్బు ఇతర అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలపాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.మంగళవారం తంగాళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లాలో తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి - జిల్లెళ్ల చెక్ పోస్ట్, గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధి - పెద్దమ్మ చెక్ పోస్ట్, ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి - వెంకట్రావ్ పల్లి చెక్ పోస్ట్,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి - ఫజుల్ నగర్ చెక్ పోస్ట్,బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధి - కొదురుపాక చెక్ పోస్ట్,రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధి - మనాల క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి మద్యం,డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో పరిధిలో ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్ట్ ల వద్ద జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని అన్నారు.ఎన్నికల నియమావలిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉప్పు అక్షిత పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు



కరీంనగర్ 19(వాయిస్ టుడే) ఉప్పు అక్షిత పటేల్ జన్మదిన సందర్భంగా కరీంనగర్లో తిరుమల నగర్ ఉప్పు పద్మ రవీందర్ పటేల్ నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. కేకు కట్ చేయడం. జరిగింది..పలువురు ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగినది ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో మరెన్నో జరుపుకోవాలని మహాశివుని ఆశీస్సులు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారు ఉప్పు పద్మ . డాక్టర్.రవీందర్ పటేల్ దంపతులు కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ పురంశెట్టి ఆ నోహర్ .ఎడ్ల అనిల్ .. రాజమల్లు గౌడ్.భాస్కర్. అశోక్ రాకేష్. మార్కొండ కిషన్ పటేల్. రాచమల్ల సుగుణాకర్ పటేల్, నాయక్ .దొంగల మల్లేశం. మిర్తీ శ్రీనివాస్.. శ్రీకాంత్ జగన్ సుజాత రెడ్డి కలర్ సత్తన్న తదితరులు పాల్గొన్నారు

## అవగాహన లేక ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నాం




కరీంనగర్ 19(వాయిస్ టుడే )ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన లేకపోవడం వల్ల మన ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నామని డాక్టర్ కేర్ హోమియోపతి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ ఎం రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ప్రతిమ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యం పట్ల ప్రజలకు పూర్తి అవగాహన లేకపోవడం వల్ల తమ ఇష్టానుసారంగా మందులను వాడుతున్నారని తద్వారా అనారోగ్యాల పాలవుతున్నారని ముఖ్యంగా హైదరాబాదులో కంటే కరీంనగర్ లాంటి జిల్లా కేంద్రాలు తోపాటు పట్టణాలు గ్రామస్థాయిలో అవగాహన తక్కువగా ఉందన్నారు. గత పది సంవత్సరాల క్రితం కంటే ఇప్పుడు రోగాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. చాలా వరకు వ్యాధులు అంతు చిక్కని కూడా ఉన్నాయని తెలిపారు. మందులకు లొంగని రోగాలు కూడా వస్తున్నాయని వెల్లడించారు. అన్ని వ్యాధులకు హోమియోపతిలో మందులు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. భవిష్యత్తు స్థలాలు కూడా బాగుండాలని ఉద్దేశంతో థాంక్యూ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నిర్వహిస్తామని తెలిపారు. డాక్టర్ కేర్ సంస్థ ద్వారా జిల్లా ప్రజలకు 10 సంవత్సరాలుగా ఎనలేని సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరజ డాక్టర్ భార్గవి డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 9.50 లక్షల నగదు పట్టివేత

వాయిస్ టుడే, మిర్యాలగూడలిప్రతినిధి: ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వాడపల్లి సరిహద్దు చెక్పోస్ట్ వద్ద కారులో తరలిస్తున్న 9.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం చెక్ పోస్ట్ వద్దా వాహనాలు తనిఖీ చేస్తుండగా నెల్లూరు పట్టణానికి చెందిన పెనుక గోపీనాథ్ రెడ్డి, హైదరాబాద్ నుండి నెల్లూరుకు వెళ్తూ కారులో 9.5 లక్షల నగలు తీసుకొని వెళుతున్నాడని నగదుకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో నగదు స్వాధీనం చేసుకొని మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు తెలిపారు.

## అంతర్ జిల్లా చెక్ పోస్టులను తనిఖీ చేసిన కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 19 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి మండలం కాసిపేట, బెల్లంపల్లి 2వ పట్టణ పోలీస్టేషన్ పరిధిలోని చెక్ పోస్టులతో పాటు, తాండూర్ మండలం రేపల్లెవాడలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఈరోజు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలను ప్రలోభపెట్టే అంశాలైన నగదు, మద్యం, కానుకల రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.




## ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు చేయించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ 19(వాయిస్ టుడే )గర్భిణులు ప్రైవేటు దవాఖానలకు వెళ్ళకుండా ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో అత్యుత్తమ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మంగళవారం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. మహిళలకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలపై సిబ్బందిని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణీలు ప్రైవేటు హాస్పిటల్ ల్లోకి వెళ్లి అనవసరంగా డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీలు చేయించుకోవాలని, ఈ మేరకు అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నార్మల్ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఐపి వార్డు, ఆపరేషన్ థియేటర్ ను కలెక్టర్ పరిశీలించారు. హాస్పిటల్ కి సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, హుజురాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ చందు, మెడికల్ ఆఫీసర్ కీర్తన, సిహెచ్ఓ సాజిత్ హుస్సేన్, మహిళా వైద్యులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి చేయుత నిచ్చిన యువచైతన్య దీపం ఫౌండేషన్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 19బీ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగోండ గ్రామ వాస్తవ్యులు మంచాల రమేష్ వారం రోజుల క్రితం అనరొగ్యం కారణంగా చనిపోయిన సమాచారం తెలుసుకున్న యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతి దాతల సహకారంతొ మంగళవారం తడగోండ గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి ఫౌండేషన్ ద్వార 50 /%ఖస్త్ర% బియ్యం అందజేశారు. రమేష్ కూతురు చదువు కు సంబంధించి నోట్ స్టడి మెటిరియల్స్ కుడా ఫౌండేషన్ ద్వార అందజేస్తామని పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుర్ర రాజు, బుర్ర సోము వట్సప్ సోషల్ మీడియా స్టార్, ముదాం కమలాకర్, మంచాల శ్రీనివాస్ మంచాల నీకిల్ మరియు పౌండేషాన్ సభ్యులు పసికంటి మహేష్ తిరుపతి నాగరజు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ఆర్థిక సాయం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 19: గత కొన్ని రోజుల క్రితం తడగొండ గ్రామం లో మరణించినటువంటి మంచాల రమేష్ కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ ఇ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ముదం శ్రీనివాస్. మండల బీసీ సెల్ అధ్యక్షులు హరికృష్ణ. ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్. మహమ్మద్ హుస్సేన్. గుడి శేఖర్ రెడ్డి. కాడే భాస్కర్. మండల శ్రీనివాస్. ఎండి రఫీ. కొండం శ్రీనివాస్ రెడ్డి. గూడ శ్రీనివాస్ రెడ్డి. పెండ్లి నాగరాజ్. మండల నరేష్. కొండ శంకరయ్య. ఎర్ర రవి తడగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కమీషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు



కరీంనగర్ 19(వాయిస్ టుడే )లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల జాబితా వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం , ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఆదేశాల మేరకు కమీషనరేట్ వ్యాప్తంగా కరీంనగర్ వన్ టౌన్ , టూ టౌన్ , త్రీ టౌన్ పరిధిల్లోని బస్ స్టాండ్ ఏరియా, కమాన్ చౌరస్తా , మంచిర్యాల చౌరస్తా, గీతాభవన్ చౌరస్తా తో పాటుగా పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీలతోపాటుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు సైతం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని, ఉల్లంఘించి పట్టుబడిన వారిపై చట్టప్రకారంచర్యలు తప్పవని తెలిపారు.

## పీఎం నరేంద్రమోదీని కలిసిన అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు



నిజామాబాద్, మార్చి19, వాయిస్ టుడే ప్రతినిధి: జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీత విద్యాలయంలో నిజామాబాద్, కరీంనగర్ పెద్దపల్లి పార్లమెంటులకు సంబంధించి భారతీయ జనతా పార్టీ విజయసంకల్పయా సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నుంచి పెద్ద మొత్తంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు నరేంద్ర మోడీని కలవడం జరిగింది. బిజెపి నాయకులు జనగామ బాలు, గుగులోత్ తిరుపతి నాయక్,పసుపుల సాయికుమార్, పిరంబుద్రు వాసు తదితరులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి జనం గుండెల్లో ఉంది

### పదేళ్లలో దేశ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం చేసిన కృషి ప్రజల మనసులో నిలిచాయి

### గల్లీ నుండి ఢిల్లీ దాకా ఒకటే మాట .. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్



కరీంనగర్ 19(వాయిస్ టుడే )బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర బిజెపి ప్రభుత్వం గత పది ఏళ్లుగా దేశ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు, చారిత్రక నిర్ణయాలు ప్రజల మనసులో చెరగని ముద్రను వేశాయని, నేడు జనం గుండెల్లో బిజెపి ఉందని, గల్లీ నుండి ఢిల్లీ దాకా ఒకే మాట వినిపిస్తుందని, అది ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఏం చేసిందని మాట్లాడే రాజకీయ పార్టీలు, ఇప్పటికైనా బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. 2014 ముందు ఆ తర్వాత అనే విధంగా బిజెపి ప్రభుత్వం దేశాన్ని మార్చిందని, నేడు భారతదేశం అన్ని విషయాల్లో ప్రపంచంతోనే పోటీ పడుతుందనన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు చేపట్టిన అభివృద్ధి పనులు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందులో ముఖ్యంగా దివ్యరాముని భవ్య రామమందిరం ఆర్టికల్ 370 రద్దు భారత్‌లో కాశ్మీర్ విలీనం జీడీపీ - %వి%3.8 ట్రిలియన్ (2014 ముందు కంటే రెట్టింపు) ప్రపంచ ఆర్థిక ర్యాంక్ - 2014 లో ఉన్న 10 వ స్థానం నుండి 5 వ స్థానానికి,లితలసరి ఆదాయం - ? 115000 (2014 ముందు కంటే రెట్టింపు) ఎగుమతులు - %వి%750 బిలియన్లు (2014 ముందు కంటే 400% పెరుగుదల) మెట్రో సౌకర్యం ఉన్న నగరాలు - 20 (2014 ముందు కంటే 400% పెరుగుదల) విద్యుత్ సౌకర్యం ఉన్న మారుమూలగ్రామాలు - 2014 లో ఉన్న 40% నుండి 100% ఎక్స్‌ప్రెస్‌వే పొడవు - 4067 కి.మీ.లు (2014 నుంచి 600% పెరుగుదల) జాతీయ రహదారులు - 53700 కిమీలు (రెట్టింపు) రైల్వే పొడవు - 55198 కి.మీ (2014 నుంచి రెట్టింపు) యునికార్న్ - కేవలం 1 నుండి 114 1జి బిడేటా ధర - 200 నుండి ?15 ఇంటర్నెట్ కనెక్షన్లు - 771.3 మిలియన్లు (1200% పెరుగుదల) డిజిటల్ లావాదేవీలు - 4% నుండి 76.1% ఐఐటి లు - 16 నుండి 23 ఐ ఐ ఎం లు - 13 నుండి 25,లిఖాదీ విక్రయాలు - 6000 కోట్లు (6 రెట్లు పెరుగుదల)

మెట్రో - 860 కి.మీ (400% పెరుగుదల) ఫారెక్స్ నిల్వలు - $594 బిలియన్లు (రెట్టింపు) రైల్వే విద్యుదీకరణ - 37000 ఆర్ కే ఎం లు (700% పెరుగుదల) ఎంబిబిఎస్ సీట్లు - 100163 (రెట్టింపు) మెడికల్ పీజీ సీట్లు - 65335 (మూడు రెట్లు) ఏ ఐ ఐ ఎం ఎస్ - 7 నుండి 22 మెడికల్ కాలేజీలు - 660 (రెట్టింపు) విమానాశ్రయాలు - 148 (రెట్టింపు) ఎస్ డి ఐ ఇన్‌ఫ్లోలు - %వి%596 బిలియన్లు(రెట్టింపు) బ్యాంక్ & జన్‌ధన్ ఖాతాలు - 35% నుండి 98%, హై స్పీడ్ రైలు - 0 నుండి 9 కొత్త రైలు ప్రారంభ సమయం - 2 నెలలు (800% పెరుగుదల)

పారిశుధ్యం - 39% నుండి 85% గ్రామీణ రోడ్ల నిర్మాణం - 130 కిమీరోజు(రెట్టింపు) విశ్వవిద్యాలయాలు - 723 నుండి 1100 మొబైల్ తయారీ - 5 కోట్ల నుండి 31 కోట్లు (ఇప్పుడు ఇండియా వరల్డ్ లీడర్) గ్యాస్ కనెక్షన్లు - 55% నుండి 90% సాధారణ సేవా కేంద్రాలు - 300000 (400% పెరిగింది) ఆప్టికల్ ఫైబర్ - 0.2% నుండి 50% ఐటీ రిటర్న్లు - 7 కోట్లు (రెట్టింపు) ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంక్ - 142 నుండి 70 ఇన్నోవేషన్ ఇండెక్స్ - 72 నుండి 57 ఇ-గవర్నమెంట్ ఇండెక్స్ - 118 నుండి96 టూరిజం ఇండెక్స్-65నుండి40 వాతావరణ మార్పు సూచిక - 30 నుండి 14 ఇ-పార్టిసిపేషన్ ఇండెక్స్ - 40 నుండి 15 రక్షణ ఎగుమతులు - 16000 కోట్ల నుండి 100000 కోట్లు

సరిహద్దు మౌలిక సదుపాయాలు - 2000% పెంపు రాఫెల్ ఫైటర్ జెట్స్ - 36 ఆ పాచీ అటాక్ ఛాపర్స్ - 22 చినూక్స్ అటాక్ ఛాపర్స్-15 ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ - 5 స్క్వాడ్రన్లు ఇన్‌ఫ్రా వ్యయం - 33.3 లక్షల కోట్లు(33రెట్లుపెరుగుదల),లిసంపద సృష్టి - 187 లక్షల కోట్లు (14 రెట్లు పెరుగుదల) బ్యాంక్ ఎన్ పి ఏ లు - 11% నుండి 1% కి తగ్గించబడింది ఆయుష్మాన్ భారత్ - 30 కోట్ల (ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ పథకం) మొబైల్ తయారీ ప్లాంట్లు - 200 (100 రెట్లు పెరిగాయి) ప్రయోగించబడ్డ ఉపగ్రహాలు - 64 నుండి 466,

లిగ్రామ పరిశ్రమల అమ్మకాలు - 128000 కోట్లు (4 రెట్లు పెరిగాయి), సెమీ హై స్పీడ్ రైళ్లు వందే భారత్ - 0 నుండి 50, ఇస్రో బడ్జెట్ - 12600 కోట్లు (గతంలో కంటే రెట్టింపు) పంటల ఎం ఎస్ పి ధరలు భారీగా పెంపు (ఉదా..గోధుమల ఎం ఎస్ పి - ?1400 నుండి ?2275) ట్రిపుల్‌తలాక్ రద్దు, లిబిపిఎల్ కుటుంబాల కోసం 3.5 కోట్ల పక్కా గృహాల నిర్మాణం.

సౌర శక్తి సామర్థ్యం - 74.30 జి డబ్ల్యు (30 రెట్లు పెరిగింది) పవన విద్యుత్ సామర్థ్యం - 42633 ఏం డబ్ల్యు (రెట్టింపు), 80 కోట్ల పేదలకు ఉచిత రేషన్ పొరుగు దేశాలలో మైనారిటీలపై జరిగే అణచివేత/ అఘాయిత్యాలకు ముగింపు పలికేందుకు సి ఏ ఏ ని అమల్లోకి తీసుకురావడం జీఎస్టీ అమలు రైతులకు సబ్సిడీపై ఎరువుల పంపిణీ, పెట్టుబడి సాయం, నగదు బదిలీ ఉగ్ర/నకిలీ నగదు చలామణిని అంతం చేయడానికి డీమోనిటైజేషన్ అటల్ సేతు-భారతదేశంలో అతి పొడవైన సముద్ర వంతెన సుదర్శన్ సేతు-భారతదేశంలో అతి పొడవైన కేబుల్ వంతెన చీనాబ్ వంతెన-ప్రపంచంలోకెల్లా ఎత్తైన రైల్వే వంతెన అటల్ టన్నెల్-ప్రపంచంలోనే అతి పొడవైన హైవే సొరంగం దేశంలో టెర్రరిస్ట్ దాడులకు ముగింపు పాకిస్తాన్‌లో సర్జికల్ స్ట్రైక్స్ ఉగ్రకేంద్రాల ధ్వంసం పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో ఎయిర్‌స్ట్రైక్స్‌తో ఉగ్రమందను మట్టుబెట్టడం

గాల్వాన్లో చైనాను చావుదెబ్బ తీయడం కతార్ ఉరిశిక్ష విధించిన 8 మంది నేవీ అధికారులను శిక్ష నుంచి తప్పించి క్షేమంగా వెనక్కు తీసుకురావడం ప్రభుత్వ నగదు బదిలీలను నేరుగా రైతులు/లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం ద్వారా, నిధుల దుర్వినియోగం ఆపి ప్రభుత్వ ఖజానాకు వేలాది కోట్ల ఆదా చేయడం చంద్రయాన్-3 విజయం విజయవంతమైన సూర్యుని వద్దకు ఆదిత్య ప్రయోగం కాశీ కారిడార్‌లి మహాకాల్ కారిడార్ ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్లు నేషనల్ వార్ మెమోరియల్ కొత్త పార్లమెంట్ భవనం రహదారి నాణ్యత సూచీ - 42 నుండి 88 పునరుత్పాదక శక్తి - 95.7జి డబ్ల్యూ (400% పెరుగుదల) వ్యాక్సిన్‌తో భారతీయులనే గాక ప్రపంచంలోని అనేక దేశాల ప్రజలను కోవిడ్ మహమ్మారి నుండి కాపాడడం రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు సూర్య ఘర్ పథకం ద్వారా ఇంటింటికీ ఉచిత విద్యుత్ వీధి విక్రేతలకు తక్కువ వడ్డీకి ఋణాలు స్వచ్ఛభారత్ మిషన్ (అర్బన్) ద్వారా 100% బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన నగరాల్లో నిర్మించబడ్డ 62.8 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు. బహిరంగ మలమూత్ర విసర్జన లేని 4,335 నగరాలు స్వచ్ఛభారత్ (గ్రామీణ్) ద్వారా గ్రామాల్లో కల్పించబడ్డ 100% శానిటేషన్ సౌకర్యం ,. గ్రామీణ ప్రజలకు నిర్మించబడ్డ 11 కోట్ల మరుగుదొడ్లు,లి రైతులు తాము పండించిన పంట నష్టపోకుండా.. నిల్వ , శుద్ధి కేంద్రాల సామర్థ్యం 2014 లో ఉన్న ఏడాదికి 3 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2023 కల్లా 23 లక్షల మెట్రిక్ టన్నులు ఏడాదికి (సామర్థ్యం 667% పెరుగుదల) రైతులను , రిటైయిలర్లను అనుసంధానం చేసే మెగా ఫుడ్ పార్కులు - 2014 లో 2 ఉంటే, 2023 కల్లా అవి 24 అయ్యాయి రైతుల నుండి రిటెయిలర్లకు పంటను చేరవేసే సప్లై చైన్ మేనేజ్మెంట్ మౌలిక సదుపాయాలు , 2014 కు ముందు 3.6 లక్షల రైతు లబ్దిదారులుంటే 2023 కల్లా 20.8 లక్షల రైతులు లబ్ది పొందారు. (478% పెరుగుదల) పంట రవాణా ఖర్చులో రైతులకు 50% సబ్సిడీ 2014-15 తో పోల్చితే 2022-23 విద్యా సంవత్సరంలో ఉన్నత విద్యలో ప్రవేశం పొందిన 28% ఎక్కువమంది యువతులు జనధన్ బ్యాంక్ ఖాతాల్లో 56% మహిళలకు చెందినవే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద నిర్మించబడ్డ ఇళ్లలో 69% మహిళల పేరిట లేదా జాయింట్‌గా రిజిస్టర్ అయ్యాయి ప్రధానమంత్రి మాతృవందన యోజన క్రింద ఉచితంగా వైద్యపరీక్షలు చేయించుకున్న 4 కోట్ల మంది గర్భిణులు. గర్భిణీ స్త్రీల పోషకాహారానికి ప్రతి ఒక్కరికి ?5 వేల చొప్పున 4 కోట్ల మందికి అందించడం జరిగింది. సురక్షితం కాని గర్భవిచ్ఛిత్తిని అరికట్టడానికి అమల్లోకి తేబడ్డ కొత్త చట్టం - మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (అమెండ్‌మెంట్) యాక్ట్ 2021 తీసుకువచ్చిందని, దేశ భవిష్యత్తు కోసం అవసరమైన అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత బిజెపి మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.



## నాడు ట్రాక్టర్ డ్రైవర్లు, దినసరి కూలీలు నేడు దళిత బందు పథకంతో ఓనర్లు అయ్యారు

### - దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

వాయిస్ టుడే - జమ్మికుంట: గత రెండు సంవత్సరాల క్రితం హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద దళితులను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దళిత బంధమే పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని నియోజకవర్గంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున అందించడంతో లబ్ధిదారులు హుజురాబాద్ మండలం చిలుకూరు గ్రామానికి చెందిన కనకం మధునమ్మ మల్లయ్యలు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసేవాడని దళిత బంధు పథకం ద్వారా ట్రాక్టర్ కొనుక్కొని ఓనర్ అయ్యారని , రోజు ట్రాక్టర్కు వచ్చిన డబ్బులను పొదుపు చేశారు. అదే విధంగా కుమారుడు రేఖా రాజులకు దళిత బంధు పథకం ద్వారా డీసీఎం వ్యాన్ తీసుకొని ఓ ప్రైవేట్ కంపెనీలో లీజుకు పెట్టగా నెలసరి వచ్చిన డబ్బులను పొదుపు చేసుకొని సొంత షిఫ్ట్ డిజైర్ కారును కొనుగోలు చేసుకుని మంగళవారం చిల్పూర్ గ్రామంలో ఉన్నటువంటి హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ ప్రభు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దళితులను ధనవంతులు చేయడం కోసం దళిత బంధు అనే పథకాన్ని రూపకల్పన చేయడం గర్వకారణమని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు 18 దళిత కుటుంబాలకు పది లక్షల రూపాయల చొప్పున అందజేయడంతో దళితులు వ్యాపారులుగా మోటార్ వెహికల్స్ ఓనర్లుగా తయారయ్యారవుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందారని తెలిపారు.దళిత బంధు పథకంలో మొదటి విడతగా ఐదు లక్షల రూపాయలు విడుదల చేసి వివిధ వ్యాపారంలో చేస్తున్న వారికి రెండో విడత సుమారు 5000 మందికి కుటుంబాలకు తమ అకౌంట్లో నుండి వెంటనే విడుదల చేసి దళితులను ఆర్థికంగా ఆదుకోవాలని, వారి పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ మాజీ సర్పంచ్ కోడుగుటి శారద ప్రవీణ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అమలులోకి పార్లమెంట్ ఎన్నికల కోడ్

### - రుద్రంగిలో ముమ్మర తనిఖీలు నిర్వహించిన పోలీసులు



రుద్రంగి, మార్చి19, వాయిస్ టుడే ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్ర తరలించే వారిపై నిఘా పెంచమన్నారు. చెక్ పోస్ట్ వద్ద వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పంపించడం జరుగుతుందని వాహనదారులు సహకరించాలని కోరారు. అలాగే వాహనదారుల వద్ద 50 వేల రూపాయలకు మించి ఉంటే అట్టి నగదును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అధిక మొత్తంలో నగదు కానీ మద్యం కానీ తరలిస్తే వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో శ్రీ లక్ష్మినరసింహా స్వామి ఆలయ భూమి

### - ఆలయ భూమి కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరిక



రుద్రంగి, మార్చి19, వాయిస్ టుడే ప్రతినిధి: ఆలయ భూములను ఎవరైనా కబ్జా చేస్తే అధికారుల దృష్టికి తీసుకువెల్లి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలయకమిటి చేర్మెన్ కొమిరె శంకర్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినరసింహా స్వామి ఆలయ గుట్ట ప్రాంతంలో కొందరూ వ్యక్తులు కబ్జా చేసి చెట్లను బండరాళ్లను చదును చేసి బెస్మిట్ నిర్మాణం చేసిన స్థలాన్ని ఆలయకమిటి చేర్మెన్ కొమిరె శంకర్ పరిశీలించారు. అనంతరం కొమిరె శంకర్ మాట్లాడుతూ... దేవుని భూమి కబ్జా చేయడం మహాపాపమని,ఆలయ భూమిని కబ్జా చేసిన వ్యక్తులు ఎవరైనా సరే ఇకనైనా తవ్వకాలు ఆపాలని అన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ భూములను కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. 5 ఎకరాల్లో ఆలయ భూమి ఉంటుందని ఆలయ భూముల్లో మట్టి తవ్వకాలు జరిపిన భూమిని చదును చేసిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆలయ వైస్ చైర్మన్ దాసరి గంగరాజం పడల శంకరయ్య ఉన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

నర్సంపేట(వాయిస్ టుడే) నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన బొమ్మరమైన నగేష్ హరిచందన ఆహ్వానం మేరకు వారి కూతుర్లు సితార - సంజన చెవులు కుట్టించే కార్యక్రమానికి విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు మండల అధ్యక్షులు బక్కి అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్ మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు చల్లా పాపిరెడ్డి ఈదునూరి సాయి కృష్ణ మెరుగు విజయ్ కొల్లి వెంకటసుబ్బారెడ్డి మెట్టు నరసింహారెడ్డి ఈదునూరి ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ బాల్నే ప్రశాంత్ చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని కేంద్ర బలగాల జెండా మార్చ్

సూర్యాపేట, (వాయిస్ టుడే చింతలపాలెం మేళ్లచెరువు మండల్ రిపోర్టర్)(19 మార్చి 2024 ) సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలోత్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండల వ్యాప్తంగా ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు సిబ్బంది అంతా బాగా కృషి చేయాలని కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి అన్నారు. కేసుల్లో ఉన్న వారిపై ఎన్నికల సంఘం దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కేంద్ర బలగాలతో కవాతు జెండాను నిర్వహించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు కోడ్ అమలులో ఉంటుందని ఆమె తెలిపారు. సీఐ వెంట స్థానిక ఎస్ఐ పరమేశం, కేంద్ర బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు. అనంతరం మేళ్ల చెరువు-హుజూర్ నగర్ క్రాస్ రోడ్డు వద్ద పలు వాహనాలను ఎస్ఐ పరమేష్ తనిఖీ చేశారు.




## మండల వ్యాప్తంగా నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

### మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి

మునగాల మార్చి 19 (వాయిస్ టుడే)మునగాల మండల వ్యాప్తంగా రానున్న వేసవికాలంలో ఏ గ్రామంలోనూ నీటి సమస్య రాకుండా ఉండాలని నీటిపారుదల & పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు కోదాడ నియోజకవర్గ MLA ఉత్తమ్ పద్మావతి రెడ్డి లు మండలంలోని ప్రతి గ్రామానికి 2 లక్షల రూపాయల చొప్పున నిధులు కేటాయించగా నేలమర్రి ఎస్సీ కాలనీ లో బోరు పైప్ లైన్ కి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైప్ లైన్ బోరు వేయించి మిట్ట గూడెం నేలమర్రి గ్రామాల ప్రజలు 10 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించటం జరిగింది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నలబోలు సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షం రెడ్డి, ఇంద్రారెడ్డి వీరారెడ్డి, సుందరయ్య, హరిష్ ,వెంకన్న, మణికంఠ, రాములు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

### తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ పిశాంతి కుమార్

తొర్రూర్ మార్చి 19, వాయిస్ టుడే : వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పట్టణ కేంద్రంలో నివసిస్తున్న ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ అన్నారు మంగళవారం తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ యందు వాటర్ స్టోరేజ్ లేనందున మిషన్ భగీరథ వాటర్ తొర్రూర్ పట్టణానికి ఇవ్వలేకపోతున్నామని ప్రజలకు తెలియజేశారు. మాదిరిపురం ఫిల్టర్ బెడ్ అధికారులు తగు సూచనల మేరకు పట్టణంలో గల మంచినీటి బావిని, చర్లబావిని శుభ్రపరచి రిపేరు చేయించి తొర్రూర్ పట్టణ ప్రజలకు మంచినీటిని అందించేలా చూడవలసిందిగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించినట్లు తెలిపారు. అట్టి ఆదేశాల మేరకు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఈ రెండు బావిలను శుభ్రం చేసి, మరమ్మతులు చేయించి ఈ నీటిని వాటర్ టెస్ట్ కు గాను, మాదిరిపురం ఫిల్టర్ బెడ్ ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. అక్కడి అధికారులు వాటర్ టెస్టింగ్ చేసిన రిపోర్టు ఆధారంగా ఈ రెండు బావిలలో వాటర్ ను కాచి చల్లార్చిన తర్వాతనే త్రాగాలని సూచించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరూ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ
రంజిత్, వాటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన సి.పి



హన్మకొండ మార్చి 19 (వాయిస్ టుడే ప్రతినిధి) సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మంగళవారం నాడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ లోని మార్కజీ హై స్కూల్ లో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్ ఫోన్ జోన్ గా పరిగణలోనికి తీసుకుపోవడంతో పాటు పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## దివ్యాంగులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**ఏ.ఆర్.ఓ/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే..**

**దివ్యాంగులు సీనియర్ సిటిజన్ లకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన**




వరంగల్ మార్చి 19 (వాయిస్ టుడే ప్రతినిధి) దివ్యాంగులు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని ఏ.ఆర్. ఓ /జిడబ్ల్యూఎంసీ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సాధారణ లోక్ సభ ఎన్నికల నేపద్యం లో స్వీప్-2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ & ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) కార్యక్రమం లో భాగం గా మంగళవారం వరంగల్ జిల్లా పరిధి ఐ ఎం ఎ హల్ లో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ లకు ఓటు హక్కు వినియోగం పై ఏర్పాటు చేసిన చేసిన అవగాహన కార్యక్రమానికి కమీషనర్ ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భం గా ఏ.ఆర్. ఓ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు వేయడానికి దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంప్ ల ఏర్పాటు ప్రత్యేక క్యు లైన్లు తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వరంగల్ తూర్పు నియోజక వర్గం లో సుమారు 12 వేల మంది దివ్యాంగ ఓటర్ లు ఉన్నారని, ఓటు హక్కు వినియోగించు కోవడాన్ని బాధ్యత గా భావించాలని, ఫాం-8 సమర్పణ ద్వారా పి డబ్ల్యు డి మార్కింగ్ ఇవ్వాలని, దివ్యాంగులు 12(%ఎ%)సమర్పించి హెూం ఓటింగ్ నమోదు చేయించుకొని ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని కమీషనర్ తెలిపారు. ఈ సందర్భం గా దివ్యాంగ ఓటర్లచే ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, టి పి ఆర్ ఓ రాజేష్ కుమార్, తహశీల్దార్ ఇక్బాల్, టి ఎం సి రమేష్, దివ్యాంగ నాయకులు బండి రాజేందర్, చక్రపాణి, వాణి, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## మామునూరు ఏసిపి నీ కలసిన ఎస్సి ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్



వరంగల్ మార్చి 19 (వాయిస్ టుడే ప్రతినిధి) మామునూరు ఏసిపి గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తిరుపతి ని వరంగల్ జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి అయన కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనుల పై జరిగే దాడులను అరికట్టాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలుపరిచి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజల భూములను భూ కబ్జాదారుల నుండి కాపాడాలని రక్షణ కల్పించాలని అలాగే దళిత గిరిజనుల మహిళల అత్యాచారాలను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని పోస్కో దిశ చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలని మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని వారికి రక్షణ కల్పించాలని కోరారు.

## మైనర్‌కు బైక్ ఇచ్చిన తండ్రికి జైలు

వరంగల్ (వాయిస్ టుడే) మైనార్టీ తీరని కుమారుడికి బైక్ ఇచ్చిన తండ్రికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు ఈనెల 8న హనుమకొండ తెలంగాణ జంక్షన్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ చిన్న గూడూరు కు చెందిన 14 ఏళ్ల అబ్బాయి బైక్ నడుపుతూ పట్టుబడ్డారు. బాలుడికి వాహనం ఇచ్చిన కారణంగా తండ్రికి సురేష్ కు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు రెండు రోజుల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి వీరస్వామి తీర్పునిచ్చారు.



## చెక్ పోస్ట్ ను పరిశీలించిన రూరల్ సి ఐ శ్రీనివాస్,తహశీల్దార్ పుష్పాలత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 19: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తో పాటు తహసిల్దార్ పుష్పలతలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్ర తరలించే వారిపై నిఘా పెంచమన్నారు. చెక్ పోస్ట్ వద్ద వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పంపించడం జరుగుతుందని వాహనదారులు సహకరించాలని కోరారు.అలాగే వాహనదారుల వద్ద 50 వేల రూపాయలకు మించి ఉంటే అట్టి నగదును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అధిక మొత్తంలో నగదు కానీ మద్యం కానీ తరలిస్తే వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలని కోరారు.వారి వెంట ఎస్ ఐ దూలం పృథ్వీధర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

## వృత్తి విద్యా కోర్సులకు ఆహ్వానం

### - స్పాట్ అడ్మిషన్లకు నేడే చివరి తేది



మునగాల మార్చి 19 (వాయిస్ టుడే) 2023 -24 విద్యా సంవత్సరానికి తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్ల ప్రారంభమైనట్లు కోదాడ లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ మంగళ వారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తమ అకాడమీ లో కొర్సులు ల్యాండ్ సర్వేయర్(6నెలలు) ,బ్యూటిషన్ (3నెలలు), ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్(9నెలలు) ,కోర్స్ కోర్సులకువిద్య సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన వారు, ఆ పై చదివిన వారందరికీ అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ కోర్సులకు బ్యూటిషన్ మరియు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాలు విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు అడ్మిషన్ల కి చివరి తేదీ ఈ నెల 20 వరకు స్పాట్ అడ్మిషన్లు వున్నవి మరిన్ని వివరాలకు లక్ష్యా డిస్టెన్స్ అకాడమీ నయానగర్ ,కోదాడ ,బ్రిలియంట్ స్కూల్ పక్కన ఫోన్ నంబర్లకు 9542107771 , 7981528312 సంప్రదించాలని కోరారు.



## ఎటువంటి అనుమతి లేకుండా అధికారుల కళ్ళుగప్పి జోరుగా మట్టి దందా

(వాయిస్ టుడే చింతలపాలెం మేళ్లచెరువు మండల్ రిపోర్టర్) (19 మార్చి 2024) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం కృష్ణా నది పరివాహక ప్రాంతమైన పులిచింతల ముప్పు గ్రామాల కింద మునిగిన భూముల నుండి మట్టిని అక్రమంగా ఎటువంటి సమాచారం అనుమతి లేకుండా తరలిస్తున్నారని సమాచారం తెలుసుకున్న అధికారులు వెంటనే ఆ స్థలానికి వెళ్లి చూడగా అక్కడ భారీగా ప్రోక్లైన్లు భారీ మెషిన్లు టిప్పర్లు ఉన్నట్టు గుర్తించారు . అధికారులు చెప్పిన వివరాల ప్రకారంఅక్కడ ఉన్న మూడు టిప్పర్లను స్వాధీన పరుచుకొని సీజ్ చేయటం జరిగింది . ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అధికారులు . డి ఎఫ్ ఓ సతీష్ కుమార్. చింతలపాలెం మండల ఎమ్మార్వో సురేందర్ రెడ్డి. ఎస్సై సైదిరెడ్డి, రేంజర్ ఆఫీసర్ లక్ష్మీపతిరావు, గౌతమ్ సెక్షన్ ఆఫీసర్ ఫ్రేమ్ జ్యోతి ఫారెస్ట్ సిబ్బంది ప్రదీప్ శ్రీనివాస్ వినోద్ అనిల్ వెంకన్న పాల్గొన్నారు.



## ఆంధ్ర సరిహద్దుల వద్ద ముమ్మర తనిఖీలు

(వాయిస్ టుడే చింతలపాలెం మండల రిపోర్టర్) (19 మార్చి 2024) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దు కావడంతో ప్రత్యేకమైన నిఘా ఉంటుందని . చింతలపాలెం మండలంలో బుగ్గమాదారం పులిచింతల ప్రాజెక్టు దొండపాడు చింత్రియల వద్ద చెక్ పోస్టులు.ఏర్పాటు చేశామని సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చింతలపాలెం మండలంలో దొండపాడు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు ప్రత్యేకమైన కట్టుదిట్టంగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తామని ఎస్సై సైదిరెడ్డి తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 20 మార్చి, 2024

# నాకు పార్టీ మారే ఉద్దేశ్యం లేదు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి



హనుమకొండ 19 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి) హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి దయాకర్ రావు , ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొన్నారు.

ఈ సందర్బంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నాకు పార్టీ మారే ఉద్దేశ్యం లేదు. నా రాజికియ జీవితంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూసాను. వైయస్సార్ ఎన్నో ఇబ్బందులు పెట్టినప్పుడే నేను పార్టీ మారని మనిషిని, పార్టీ మారే ప్రసక్తే లేదు. ప్రణీత రావు ఎవరో కుడా తెలియదు. ఫోన్ ట్యాపింగ్ తెలియదు, వార్ రూమ్ కూడా నాకు తెలియదు. ఆయన వాళ్ళ అమ్మమ్మ ఊరు పర్వతగిరి. నా పేరు చెప్పాలని ప్రణీత రావు మీద వత్తిడి తెస్తున్నారు.

కాంగ్రెస్ వంద రోజుల పాలన ఫెయిల్ అయిందని ప్రజలు అనుకుంటున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేరు. ఎన్నికల కోసమే డ్రామా చేశారు. కేసీఆర్ పెట్టిన పథకాలు కూడా అమలు చేయట్లేరు. మాయ మాటలు చెప్పడం, మోసాలు చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు నీళ్లు లేవు, పంటలు ఎండిపోతున్నాయి. మండే వేసవిలో కూడా చెరువులు నింపిన మహానుభావుడు కేసీఆర్ చాలా మంది నాయకులు పార్టీ వీడి పోతున్నారు. బిజినెస్, ల్యాండ్ దందాలు, తప్పుడు పనులు చేసేవారు అధికార పార్టీలోకి పోతున్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండండి, నాయకులు పోయినంత మాత్రాన ఏమి కాదు. కార్యకర్తలు మీద తప్పుడు కేసులు పెడితే మేము పోలీస్ స్టేషన్ లో కూర్చుంటాం. బీఆర్ఎస్ పార్టీని కాపాడుకుందాం. గెలుపు, ఓటములు సహజం ఎన్టీఆర్ లాంటి నాయకునికి కూడా ఓటమి తప్పలేదు అని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ ఫోటోతో గెలిచిన నాయకులు ఇప్పుడు పార్టీ మారుతున్నారు. పార్టీ మారిన నాయకులతో క్యాడర్ పోవట్లేదు. పచ్చని చెట్టుకు ఎండిపోయిన ఆకులు రాలిపోయినట్టు పోతున్నారు. మళ్ళీ చెట్టు చిగురిస్తుంది, కాయలు కాస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎండి పోయిన పొలాలు, కాలిపోతున్న మోటార్లు కనిపిస్తున్నాయి. ప్రజల పక్షాన పోరాడుతాము. రాష్ట్రంలోని చోటా భాయ్, కేంద్రంలోని బడా భాయ్ కలిసి కేసీఆర్ మీద కుట్ర చేస్తున్నారు. నేను ఫుల్ టైం పొలిటీషియన్ ను, వ్యాపారాలు లేవు. పార్ట్ టైం పొలిటీషియన్ లు పార్టీ మారిన వచ్చే నష్టం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమం లో కూడా మాజీ చైర్మన్లు యాదవరెడ్డి , సుందర్ రాజ్ యాదవ్, నాగూర్ల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పునీత బోజప్ప మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట(వాయిస్ టుడే) చెన్నారావుపేట మండలంలోని బోజిపేట గ్రామంలో పునీత బోజప్పా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతషాలతో ఉండాలని ఆ యేసు యొక్క ఆశీస్సులు నిండుగా ఉండి ప్రజలందరూ బాగుండాలని ఆ దేవున్ని కొరుకున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు,మండల కమిటీ నాయకులు, మండల నాయకులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఉప సర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థిని విద్యార్థులకు టై బెల్ట్ ఐడి కార్డుల పంపిణీ

తొర్రూర్ /దంతాలపల్లి మార్చి 19, వాయిస్ టుడే : మండల పరిధిలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు తమ్మి రమేష్ వివాహ దినోత్సవ సందర్భంగా తొర్రూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టై బెల్ట్ మరియు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సరస్వతి తొర్రూర్ అధ్యక్షులు ఎం సోమయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి పెంచిన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని, కోరారు. అనంతరం ఆర్థిక కార్యదర్శి %జు%.శ్రీనివాస్ మరియు సిహెచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, స్వచ్ఛంద సంస్థలు అందించే ప్రోత్సాహకాలను కూడా వినియోగించుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పదవ తరగతిలో జిపిఏ 10 సాధించిన విద్యార్థులకు మా వాసవి క్లబ్ తరఫున ప్రోత్సాహక బహుమతులను అందిస్తామని, తను పనిచేస్తున్న పాఠశాలలోనే విద్యార్థులకు సుమారు 7000 రూపాయల విలువ గల టై లు ,బెల్టులు, ఐడి కార్డులు పంపిణీ చేసిన తమ్మి రమేష్ ను అభినందించారు. ఇంకా ఆసక్తిగల దాతలు తమ పుట్టినరోజు, వివాహ వేడుకల రోజు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు వెంకన్న , జాఫర్ అలీ, శోభారాణి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపయోగంగా ఉన్న భవనాలను వినియోగంలోకి తీసుకొస్తాం

### మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ మార్చ్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను ప్రజల అవసరం మేరకు వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం పట్టణంలోని పురాతన తహశీల్దార్ నివాస భవనాన్ని ఆయన పరిశీలించారు. గత కొంతకాలంగా వినియోగించకపోవడంతో నిరుపయోగంగా మారిన ఈ భవనాన్ని ఏ విధంగా ప్రజలకు ఉపయోగంలోకి తెస్తే బాగుంటుందో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకటి శ్రీహరి తెలిపారు. ఆ పక్కనే ఉన్న పోస్ట్ ఆఫీస్ భవనంతో పాటు ఖాళీ స్థలాన్ని ఆయన పరిశీలించారు .కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏవైనా కార్యాలయాలు ఏర్పాటుకు అవకాశం ఉంటే వాటిని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీకి సంబంధించిన పాత పశువుల దవాఖాన, ఐడీసీ స్థలాన్ని ప్రజల అవసరాలకు ఉపయోగించే విధంగా ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద పట్టణంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలు స్థలాలను ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా ఉపయోగంలోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. అందుకు సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఎమ్మెల్యే వెంబడి కాంగ్రెస్ నాయకులు ఎండి. ఫయాజ్ కోళ్ళ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



నెమలి మార్చి 19: (వాయిస్ టుడే న్యూస్) గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసియున్న స్వయంభు వేణుగోపాల స్వామివారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 23 నుండి మార్చి 28వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఆలయ సహాయ కమిషనర్ నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు మంగళవారం ఉదయం ఈ వార్షిక బ్రహ్మోత్సవముల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ . ట్రస్టు బోర్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి

ముక్తల్ మార్చ్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: చేసిన పనులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ముందు మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు ఆందోళన చేపట్టారు .2009 ఫిబ్రవరి 2 నుండి సర్పంచులుగా బాధ్యతలు చేపట్టిన తాము గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల ఏర్పాటు, వైకుంఠధామం నిర్మాణం, డంపింగ్ యార్డ నిర్మాణం ,సిసి రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, హరితరం వంటి ఎన్నో పనులు చేపట్టామని ఇప్పటికీ తమకు ఒక్కో పంచాయతీలో రూ.5 నుండి 10 లక్షల దాకా బిల్లులు రావాల్సి ఉందని మాజీ సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా చెల్లించాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా మాజీ సర్పంచులు హెచ్చరించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వారు ఎంపీడీవో గోవిందరావుకు అందజేశారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బిల్లులు వచ్చే విదంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీడీవో మాజీ సర్పంచులకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, కార్యదర్శి గడ్డం రమేష్,భూత్పూర్ మాజీ సర్పంచు కుర్వ హన్మంతు, నాయకులు చిట్యాల లక్ష్మణ్, కృష్ణ చారి, మునిస్వామి, శ్రీనివాస్ గౌడ్ ,వెంకటేష్ గౌడ్, శంకర్ ,నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

## మార్చి 23న ఎర్త్ అవర్

### రాత్రి 8.30నుంచి 9.30 వరకు లైట్లు ఆఫ్ చేయండి

### రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్




హైదరాబాద్ : ఎర్త్ అవర్ లో భాగంగా దేశ వ్యాప్తంగా మార్చి 23న రాత్రి 8.30నుంచి 9.30 వరకు ఒక గంట పాటు లైట్లు ఆఫ్ చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో "ఎర్త్ అవర్" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్త్ అవర్ అనేది గ్రహం ఎదుర్కొంటున్న ట్రిపుల్ సంక్షోభాన్ని గుర్తించడానికి, వాతావరణ మార్పులు, జీవ-వైవిధ్య నష్టం, పర్యావరణం రక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, స్విచ్ ఆఫ్ పవర్ ద్వారా ఎర్త్ అవర్ పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం వ్యక్తులు, సంస్థలు, వివిధ సంఘాలు అనవసరమైన లైట్లను ఒక గంట పాటు ఆఫ్ చేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్దేశించారు. మార్చి 23న రాత్రి 8.30- 9.30 గంటల సమయంలో హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్, దుర్గం చెరువు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, బుద్ధ విగ్రహం, గోల్కొండ కోట, చార్మినార్, స్టేట్ లైబ్రరీ, రాష్ట్రంలోని ఇతర స్మారక చిహ్నాలన్నింటిలో లైట్లు ఆర్పాలని ఆమె కోరారు.




## అంగరంగ వైభవంగా మురళీమోహన్ స్వర్ణోత్సవ వేడుక

### ఇదే వేదికపై తెలుగు దర్శకుల, తెలంగాణ నటీనటుల, నూతన కార్యవర్గాలకు సత్కారం

హైదరాబాద్ : సీనియర్ నటులు మురళీ మోహన్ చలన చిత్ర పరిశ్రమలో అడుగిడిగి 50 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక సంస్థలు ఘనంగా సత్కరించాయి. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చైతన్య జంగా, వీస్ విజయ్ వర్మ పాకలపాటి, నిర్మాతల మండలి అధ్యక్షులు దామోదర ప్రసాద్, సెక్రటరీ ప్రసన్న కుమార్, వ్యాపార వేత్త కోగంటి సత్యం, 20 మంది యువ కధానాయకుల సమక్షంలో పండితుల వేదమంత్రాల మధ్య మురళి మోహన్ ని ఘనంగా సత్కరించారు. ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మురళి మోహన్ మాట్లాడుతూ అట్లూరి పూర్ణచంద్రరావు చేతుల మీదుగా 33 వ ఏట కళామతల్లి ఆశీస్సులు పొందిన తాను నటునిగా, వ్యాపార వేత్తగా విజయవంతంగా రాణించానని, ఈ క్రమంలో తనకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృజ్ఞతలు తెలుపుకొంటున్నానన్నారు. ఇదే వేదికపై ఇటీవల జరిగిన ఎన్నికలలో వీరశంకర్ అధ్యక్షునిగా విజయం సాధించిన తెలుగు దర్శకుల సంఘం కార్యవర్గాన్ని శుభోదయం సుబ్బారావు నేతృత్వంలో విజయం సాధించిన తెలంగాణ మూవీ టెలివిజన్ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని మురళి




మోహన్ సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. నిర్మాతల మండలి అధ్యక్ష కార్యదర్శులు దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్, దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్, ఉపాధ్యక్షులు వశిష్ఠ, తెలంగాణ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ తదితరులు మురళీ మోహన్ ఔనత్యాన్ని కొనియాడారు. స్వర్ణోత్సవ వేళ ఓ గొప్ప నటుడ్ని సత్కరించుకొనే అవకాశం రావడం పట్ల చైతన్య జంగా, విజయ్ వర్మ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రామ్ రావిపల్లి అందించిన ప్రశంసా పత్రం, మిమిక్రి రమేష్ చేసిన ఎంటర్టైన్మెంట్ సభికులను ఎంతగానో ఆకట్టుకొంది. జర్నలిస్టులు ధీరజ్ అప్పాజీ , కూనిరెడ్డి శ్రీనివాస్ లను మురళి మోహన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముంబై నుండి విచ్చేసిన నటీమణులు దని బోస్, అనీషా ముఖర్జీ, రోజా భారతి, సౌమ్య జాను, ముంతాజ్ తదితర వర్ధమాన నటీమణులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



## అత్యద్భుత విజువల్స్‌తో...

తమిళ హీరో సూర్య నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కంగువ'. ఈ భారీ పీరియాడికల్ యాక్షన్ ఫిల్మ్‌కు 'వేదాలమ్, వీరుడొక్కడే, వివేకం' వంటి చిత్రాలు తీసిన శివ దర్శకత్వం వహిస్తున్నారు. దిశాపఠాని, యోగిబాబు, బాబీడియోల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'కంగువ' సినిమాను భారీ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్‌రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చ్టేసందుకు సన్నాహాలు చేస్తున్నారు. శరవేగంగా షూటింగ్ పూర్తి చేసి సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. మంగళవారం 'కంగువ' టీజర్ విడుదలైంది. అత్యద్భుత విజువల్స్‌తో ఈ టీజర్ ఆకట్టుకుంది. ఇందులో సూర్య పోరాట యోధుడిగా చేసిన యాక్షన్ సీన్స్ థియేటర్స్‌లో అందరిచేత విజిల్స్ వేయించేలా ఉన్నాయి. ఈ చిత్రానికి ఎడిటర్: నిశాద్‌యూసుఫ్, సినిమాటోగ్రఫీ: వెట్రి పళనిస్వామి, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఏ జే రాజా, కో ప్రొడ్యూసర్: నేహా జ్ఞానవేల్‌రాజా.